ANDHRA JYOTI Vijayawada Regd No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 125 విజయవాడ, నవంబరు 7, 1968 గురువారం 8 పేజీలు : 12 పైసలు

Telephone 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఉచితం	పోస్టు ద్వారా ఉచితం
ఒక మాసానికి	3 71	3-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో బా నెం 324 విజయవాడ-2.

* అభినందనలు *

హైదరాబాద్‌లో యన్. టి. ఆర్. ఎస్టేటు తరపున ఈ నెల 8 వ తేదీన రామకృష్ణా 70 M.M. ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ థియేటర్‌గా దీపక్కు సినిమా థియేటరు ప్రారంభోత్సవం చేయుచున్న శుభ సందర్భములో నటరత్న, వర్యశ్రీ యన్. టి రామారావు, సోదరుడు యన్. త్రివిక్రమరావుగార్లకు, కోటేశ్వర టాకీసు పామర్రు తరపున నా హార్దికాభినందనలు.

పామర్రు 6.11 68

ఇట్లు బి. యన్. రెడ్డి

అమెరికా ప్రెసిడెంట్ పదవికి 'థర్డ్ పార్టీ' అన్నట్టు పోటీ

బుధవారం సాయంత్రానికి పార్టీపై నిక్సన్‌కు స్వల్పమైన ఆధిక్యత

"సమస్యల పరిష్కారానికి పార్టీకి "కొత్తరూపు"ను సంతరించండి"

గాంధీజీ ప్రబోధించిన సత్య, అహింసలను అనుసరించాలని ప్రధాని ఇందిర ఉద్బోధ

కొన్ని తప్పటడుగులు వేసినప్పటికి, ప్రగతి పథంలో దేశం పురోగమిస్తున్నదని వివరణ

కుప్పానగర్, నవంబర్ 6— దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీకి "కొత్తరూపును, కొత్త శక్తి"ని ఇవ్వవలసిందిగా కాంగ్రెసు వాదులకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఉద్బోధించారు.

లంచ్ విరామసమయానికి ముందుగా ఏ. ఐ. సి. సి. సమావేశం గాంధీ శత జయంత్యుత్సవ కార్యక్రమాల తీర్మానం గురించి చర్చ జరుపుతుండగా, ప్రధాని శ్రీమతి గాంధి 40 నిమిషాలపాటు మాట్లాడుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్యలు ఇతోధికం కావడం, దేశ పురోగతికి విఘాతాలు వాటివల్ల ప్రజలు నైరాశ్యం చెందరాదని ఉద్బోధించారు.

కష్టించి పనిచేయడానికి, బాధ్యతలు తగిన శక్తియుక్తులు, మనోబలం ప్రజలకు వున్నవని, అయితే వారిని ఏవిధంగా ప్రోత్సహించాలి అన్న విషయాన్ని పరిశీలించవలసి వున్నదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

కేవలం బలవద్రహితంగా కూర్చొని, మందికొడిగా వుండడం కంటే నడచి, పడడం యుక్తమమని ఎదిరోవడానికైనా మనం నడవవలసివున్నదని హర్షధ్వానాల మధ్య శ్రీమతి గాంధి వివరించారు.

నడక ప్రారంభించిన జాతి పక్రమ మార్గాన్ని అనుసరించగలదని, కాని కేవలం మందకొడిగా కూర్చుంటే ఎట్టి లక్ష్యాన్ని సాధించడం జరగదని ప్రధాని వివరించారు.

ఇండియా ప్రగతి సాధనకు నడక ప్రారంభించినదని, కొన్ని సమయాలలో తప్పు త్రోవన పట్టడం జరగవచ్చునని, అయితే ఏమైనప్పటికి చివరికు లక్ష్యాన్ని చేరుకొనగలదని ప్రధాని ఉద్బాటించారు.

"సమస్యల పరిష్కారానికి గాంధేయ మార్గాలను అనుసరించండి"

భాషా సమస్యనో పాటు అన్ని సమస్యల పరిష్కారానికి గాంధేయ మార్గాన్ని అనుసరించ వలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తి చేశారు.

స్వవిమర్శ, తీవ్ర వాగ్వివాదాలు ఎ.ఐ.సి.సి. సమావేశాలలో "కొత్త" ఏమీకావని ప్రధాని చెప్పారు.

చిన్నతనం నుంచి కాంగ్రెసు సమావేశాలకు వెళ్ళడం తనకు అలవాటేనని, ఎట్టి విమర్శలు లేకుండా జరిగిన కాంగ్రెసు సమావేశం తమ అనుభవంలో కానరాలేదని ఆమె అన్నారు.

ప్రభుత్వం తీరు తెన్నులు

ప్రభుత్వ వ్యవహారాల గురించి వచ్చిన విమర్శల విషయమై ప్రస్తావించి, ప్రభుత్వంలో లోటుపాటు కలవని ప్రధాని అంగీకరించారు. వేర్పాటు ధోరణులు తలయెత్తినప్పటికి ప్రజలు వివేకవంతంగా సమైక్యంగా వ్యవహరించి, ఎన్ని ఆటంకాలెదురైనప్పటికి ప్రగతిని సాధించారని శ్రీమతి గాంధి చెప్పారు.

మంచినీటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం

గాంధీజీ శత జయంత్యుత్సవం సంవత్సరంలో ప్రజలకు త్రాగడానికి నీరు లభ్యం చేసే ఎత్తకాలకు ఇతోధిక ప్రాధాన్యం ఇవ్వాలన్న నిర్ణయాన్ని ప్రధాని గట్టిగా సమర్థించారు.

ప్రజలకు త్రాగడానికి నీరు సమకూర్చడం అన్నిటికంటే ముఖ్యమని, దీనివల్లనే అత్యవసర కార్యక్రమాలు అంలో ప్రవంగిస్తూ ఉద్బోధించారు.

అనేకం వున్నప్పటికి మంచినీటి సౌకర్యం కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని ప్రధాని తెలియజేశారు.

మహాత్మా గాంధీని యోగివుంగవునిగాను, గొప్ప రాజకీయవేత్తగాను, విప్లవవాదిగాను ప్రధాని అభివర్ణించారు.

అంతర్జాతీయ సమస్యలు

విదేశీ వ్యవహారాల గురించి కూడా ఈ సందర్భంగా శ్రీమతి గాంధి ప్రస్తావించారు. లాటిన్ అమెరికన్ దేశాలలో ఇటీవల తాము జరిపిన పర్యటన విశేషాలు తెలియజేస్తూ ఆ పర్యటన తమకు హృదయకరమైనదని వ్యేహ వారధులను నిర్మించడానికి ఆ పర్యటన దోహదం చేసిందని తెలియజేశారు.

అయితే ప్రపంచంలో హింసాకాండ పెచ్చు పెరగడంపట్ల ప్రధాని విచారం వెలిబుచ్చారు.

వియత్నాంలో శాంతిస్థాపనకు దోహదం చేయగల ప్రయోజనకరమైన చర్చలకు, వియత్నాంలో బాంబుల దాడుల విరమణకు దారితీయగలదని తాము ఆశిస్తున్నామని శ్రీమతి గాంధి వివరించారు.

ప్రెసిడెంట్ జాన్సన్ అత్యంత క్లిష్టమైన, సాహసోపేతమైన నిర్ణయం గైకొన్నారని ప్రధాని శ్రీమతి గాంధి పేర్కొన్నారు

వియత్నాంలో కాని, లేదా పశ్చిమ ఆసియాలో కాని ఎక్కడైనా సరే శాంతి స్థాపన జరగాలని ఇండియా అభిలషిస్తున్నదని ఆమె చెప్పారు.

ఎ.ఐ.సి.సి. సభ ముగింపు

తీర్మానాలను అమలు జరపాలని శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

కుప్పానగర్, నవంబరు 6 — రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ మహాసభ నేటి సాయంత్రం ముగిసింది

మహాసభ ఆమోదించిన రెండు "సాధారణమైన, బాధ్యతాయుత తీర్మానాలను" అమలుజరపడానికి అన్నివిధాల కృషిచేయాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప పార్టీ సభ్యులకు మహాసభ ముగింపు సందేశంలో ప్రవంగిస్తూ ఉద్బోధించారు.

నిక్సన్ గెలిచే అవకాశం

తాజా పరిస్థితి

న్యూయార్క్, నవంబర్ 6 — అమెరికా అధ్యక్షపదవికి జరిగిన ఎన్నికలలో తాజా పరిస్థితి:

నిక్సన్‌కు : 281 హంఫ్రీకి 203 ఓట్లు వచ్చాయి.

విజయం సాధించడానికి నిక్సన్‌కు 9 ఓట్లు రావలసివుంది. అప్పుడు ప్రత్యక్షంగా అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికయినట్టు ప్రకటిస్తారు.

ఉస్మానియా స్నాతకోత్సవం

హైదరాబాద్, నవంబరు 6— ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం వచ్చే డిసెంబర్‌లో జరగవచ్చు.

స్నాతకోత్సవంలో పాల్గొనగోరే అభ్యర్థులు ఈ నెల 25 వ తేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలి. లేటుఫీతో డిసెంబర్ రెండవ తేదీలోపుగా పంపవచ్చు.

కాంగ్రెసు ఉభయ సభలలో డెమొక్రాటిక్ పార్టీకి పూర్తిగా మెజారిటీ లభ్యం

న్యూయార్క్, నవంబర్ 6 — యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెసు ఉభయ సభలలో నేడు డెమొక్రాటిక్ పార్టీ పూర్తి మెజారిటీని సంపాదించింది. సెనెట్‌లో డెమొక్రాట్లకు 53 సీటులు లభించాయి. అవి సాధారణమైన మెజారిటీ కంటె రెండు స్థానాలు అధికం. ప్రజా ప్రతినిధుల సభలో మొత్తం 435 స్థానాలలో వారు 218 స్థానాలను గెలుచుకున్నారు.

ప్రెసిడెంట్ పదవికి జరిగిన ఎన్నికలో పెద్దరాష్ట్రాలలో తీవ్రమైన పోటీ జరిగి దాదాపు చెరిసమానంగా వోట్లు రావడంవల్ల ప్రతిష్టంభన ఏర్పడే సూచనలు కానవస్తున్నాయి ఇప్పటికి 70 శాతం వోట్లను లెక్కించగా, డెమొక్రాటిక్ అభ్యర్థి హ్యూబర్ట్ హంఫ్రీ, రిపబ్లికన్ అభ్యర్థి నిక్సన్‌లు ఇరువురు పాప్యులర్ వోట్లలో 42 శాతాన్ని సంపాదించుకున్నారు.

ఎలెక్టోరల్ కాలేజీ వోటులో అత్యధిక సంఖ్యను వశపరచుకున్నారు. అయనకు దాని నుంచి గల మొత్తం 43 ఎలెక్టోరల్ వోట్లు లభించాయి.

ఎలెక్టోరల్ కాలేజీలో అన్ని రాష్ట్రాలలో తెల్లా న్యూయార్క్‌కు గల వోట్లు అధికం. సాధారణంగా ఎన్నికల ఫలితం ఈ వోట్లను సంపాదించడంపై ఆధారపడి వుంటుంది. కాని ఈ సారి ప్రెసిడెంట్ ఎన్నిక ఫలితం ఎలా వుండగలదో ఇప్పటికి ఎవరు ఊహించలేక పోతున్నారు

ఇప్పటికి తెలిసిన ఫలితాలనుబట్టి అభ్యర్థులు రాష్ట్రాలవారీగా లభించిన ఎలెక్టోరల్ కాలేజీ వోట్ల వివరాలు ఇవి :

హంఫ్రీ : కనెక్టికట్ (8), కొలంబియా జిల్లా (3), మసాచూసెట్స్ (14), రొడె ఐలెండ్ (4), వెస్ట్ వర్జీనియా (7) మెయినె (4), మిస్సోరి (12), మిన్నెసొటా (19), న్యూయార్క్ (43).

నిక్సన్ : ఇండియానా (13) కెంటకీ (9), నార్త్ డకోటా (5), న్యూహాంప్షైర్ (4), టెనెస్సీ (11), వెర్మోంట్ (3), ఫ్లారిడా (14), అరెగాన్ (6), డెలవారె (3), మేరీలాండ్ (10), నార్త్ డకోటా (4) వర్జీనియా (12), లోవా (9), మాంటానా (4).

వాలెస్ : అలబామా (10), మిస్సిసిపి (7), జార్జియా (12) లూసియానా (10).

నేడు 408 లక్షల పాప్యులర్ వోట్ల లెక్కింపు జరిగినప్పుడు డెమొక్రాటిక్ అభ్యర్థి శ్రీ హంఫ్రీ రెండు శాతం వోట్ల ఆధిక్యతలో వున్నారు. అప్పటికి శ్రీ హంఫ్రీకి 41 శాతం వోట్లు లభించగా శ్రీ నిక్సన్‌కు 39 శాతం వోట్లు వచ్చాయి.

ఎన్నిక ఫలితాన్ని ప్రతిష్టంభన పాలు చేయడంలో ప్రసిద్ధి వహిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ జార్జి వాలెస్‌కు 16 శాతం పాప్యులర్ వోట్లు పడ్డాయి.

తొలి ఫలితాలు వెల్లడైనప్పుడు శ్రీ నిక్సన్ కంటె వాల్లు శాతం వోట్లు తక్కువగావున్న డెమొక్రాటిక్ అభ్యర్థి శ్రీ హంఫ్రీ క్రమంగా పాప్యులర్ వోట్లలో ఆధిక్యతను గడించారు.

నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు వోట్ల వివరాలు ఇలా వున్నాయి హంఫ్రీ: 20.852 947 (42 శాతం), నిక్సన్: 20.786.827 (42 శాతం), వాలెస్: 7.499.610 (15 శాతం). అప్పటికి మొత్తం వోటులో 87 శాతం లెక్కింపు పూర్తి అయింది.

తర్వాత 1.45 గంటలకు వోట్ల పరిస్థితి ఇలా వున్నది: హంఫ్రీ: 22 043.622 (42 శాతం), నిక్సన్: 22 012.245 (42 శాతం), వాలెస్: 7.737 642 (15 శాతం) అప్పటికి 70 శాతం వోట్ల లెక్కింపు ముగిసింది.

ఎలెక్టోరల్ వోట్ల రంగంలో హంఫ్రీ మొత్తం 105 వోట్లుగల కొలంబియా జిల్లాలోను, ఇతర రాష్ట్రాలలోను మెజారిటీ సాధించారు. నిక్సన్ మొత్తం 154 వోట్లు గల రాష్ట్రాలలో అధిక్యతను పొందారు.

వాలెస్ మొత్తం 45 వోట్లు గల రాష్ట్రాలలో మెజారిటీని పొందారు.

హంఫ్రీపై నిక్సన్‌కు కొద్ది మెజారిటీ

నేటి సాయంత్రం 8 గంటలకు మొత్తం వోట్లలో నాలుగింట మూడువంతుల లెక్కింపు పూర్తి అయినప్పుడు హంఫ్రీ కంటె రిపబ్లికన్ నిక్సన్ కొద్ది వోట్ల మెజారిటీని గడించారు.

నిక్సన్‌లో రిపబ్లికన్ అభ్యర్థి విజయాన్ని పొందారు. అప్పటికి నిక్సన్‌కు 178 ఎలెక్టోరల్ వోట్లు లభించగా హంఫ్రీకి 161 వోట్లు వచ్చాయి.

పాప్యులర్ వోట్లలో 76 శాతం లెక్కింపు పూర్తి అయినప్పుడు వోట్ల వివరాలు ఇలా వున్నాయి.

నిక్సన్ : 23.888.513 (43 శాతం), ఈయన 178 ఎలెక్టోరల్ వోట్లుగల 25 రాష్ట్రాలను గెలుచుకున్నారు.

హంఫ్రీ : 23,859,331. (43, శాతం), ఈయన మొత్తం 161 ఎలెక్టోరల్ వోట్లుగల కొలంబియా జిల్లా సమేతంగా 11 రాష్ట్రాలను గెలుచుకున్నారు.

వాలెస్ : 8.141.212 (15 శాతం) ఈయన మొత్తం 45 ఎలెక్టోరల్ వోట్లుగల అయిదు రాష్ట్రాలను గెలుచుకున్నారు.

"గాంధీజీ ఆశించిన నవభారత నిర్మాణానికి కృషి చేయండి"

ఎ. ఐ. సి. సి. లో శతజయంత్యుత్సవ కార్యక్రమాల తీర్మానం ప్రతిపాదిస్తూ శ్రీ మురార్జీ దేశాయ్ ఉద్బోధ

ప్రజలకు త్రాగడానికి నీరు సమకూర్చడానికి ప్రాముఖ్యం ఇవ్వాలని సూచన

కుప్పానగర్, నవంబరు 6 — గాంధీజీ శత జయంత్యుత్సవ సంవత్సరంలో కాంగ్రెసువాదులు తమ ఉదాసీన వైఖరిని విడనాడి, మహాత్మగాంధి సిద్ధాంతాల ఆచరణకు నడుంకట్టాలని ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు విజ్ఞప్తి చేశారు.

నేటి ఉదయం ఎ.ఐ.సి.సి.సమావేశంలో గాంధీజీ శత జయంత్యుత్సవ కార్యక్రమానికి సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ మురార్జీ పై విధంగా ఉద్బోధించారు.

సమానత్వం, సామరస్యం, సత్యశీలత ప్రాతిపదికగా నవభారత నిర్మాణం సాధించాలని మహాత్మగాంధి కన్న కలలను సఫలం చేయవలసిందిగా ఉపప్రధాని ఉద్బోధించారు.

గాంధీజీ తమ జీవిత కాలంలో కృషి చేసిన ఆదర్శ లక్ష్యాలను పరిపూర్తి చేయడానికి, దేశంలోని అన్ని వరాల, మతాల ప్రజల సమైక్య కృషి అవసరమని శ్రీ మురార్జీ దేశాయ్ ఉద్బాటించారు.

గాంధి శత జయంత్యుత్సవ సంవత్సర కాలంలో అమలు చేయడానికి నాలుగు అంశాల నిర్మాణాత్మకమైన కార్యక్రమాన్ని సూచించే ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడగలదని తాము ప్రగాఢంగా విశ్వసిస్తున్నామని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

మహాత్మా గాంధి ప్రబోధించిన సత్య, అహింసల విధానాన్ని అందరూ ఆమోదించారని, అయితే దానిని సిద్ధాంత రీత్యా మాత్రమే ప్రజలు ఆమోదించారని గాంధీజీకి బాగా తెలుసునని శ్రీమురార్జీ పేర్కొన్నారు.

గాంధీజీ సిద్ధాంతాలను కాంగ్రెసు వాదులు ఆచరణలో పెట్టాలని, ఇందుకు పార్టీ రూపొందించిన కార్యక్రమం విజయం కావాలంటే క్షమ, స్నేహశీలత ఎంతో అవసరమని ఆయన స్పష్టంచేశారు.

దేశంకోసం అంకితమైన కాంగ్రెసువాదులు గతంలో మహాత్మాగాంధి నాయకత్వంలో స్వరాజ్యం కోసం ఎట్టి పోరాటం జరిపినదీ ఈ సందర్భంగా శ్రీ మురార్జీ ఉదహరించారు. ఆ రోజులలో కాంగ్రెసువారు ఎట్టి త్యాగాలు చేశారో ఇప్పటి యువతరం వారికి తెలియకపోవడం మిక్కిలి దురదృష్టకరమని ఆయన అన్నారు.

"స్వాతంత్ర్య సమరం తొలి దినాలలో ఏమి జరిగినదో అందరూ తెలుసుకొనడం అవసరం. కనీసం దానివల్లనైనా గాంధీజీ బోధనలను మనం గ్రహించ గలుగుతాం" అని ఆయన ఉద్బాటించారు.

గాంధీజీ శతజయంత్యుత్సవాలకు సంబంధించిన తీర్మానంలో ముఖ్యంగా నాలుగు అంశాలకు ఇతోధిక ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగింది. ఆ నాలుగు అంశాలలో ఒకటి అస్పృశ్యతా నివారణ కాగా, మంచినీటి సౌకర్యాల కల్పన, శుభ్రత, పారిశుద్ధ్యం, జాతీయ సమైక్యత మున్నగునవి తక్కిన అంశాలని ఆయన తెలియజేశారు.

వీటి తన్నా ముఖ్యమైన అంశాలున్నవని అయితే అన్ని టినీ చేర్చడంవల్ల తీర్మానం గందరగోళంగా వుండ గలదని చేర్చ లేదని శ్రీ మురార్జీ చెప్పారు.

మంచినీటి సౌకర్యాల కల్పనకు ఇతోధిక ప్రాముఖ్యం ఇవ్వాలని ఆయనకోరారు. ఈ విషయంలో ఇంతవరకు గట్టి కృషి



జరగలేదని, ఈ కార్యక్రమాన్ని అయిదేళ్ళ కాలంలో పరిపూర్తి గావించడానికి సుదృఢ దీక్ష అవసరమని అన్నారు.

ఇవన్నిటికి మించి, కుల,మత,వర్గ విభేదాలకు అతీతంగా జాతి అంతా సమైక్యంగా వుండాలని శ్రీ మురార్జీదేశాయ్ ఉద్బాటించారు.

"మతతత్వాన్ని అణచివేయాలి"

కొన్ని ప్రాంతాలలో "హిందూరాష్ట్రం" కోసం చేస్తున్న కొత్తవిభాగాన్ని బలప్రయోగంతో అణచివేయాలని, దేశానికి అప్రతిష్ఠాకరంగా పరిణమించే వేర్పాటు ధోరణులను మతతత్వాన్ని అణచివేయడం జరిగాలని శ్రీ మురార్జీ ఉద్బాటించారు.

మద్యనిషేధం సమస్య

నిన్న ఆమోదించిన మద్య నిషేధం తీర్మానం విషయమై ప్రస్తావించి, "ఈ విషయంలో భేదాభిప్రాయాలున్నవని, అయితే ఏకార్యక్రమంలోనైనా అట్టి విభేదా

(మిగతా 7 వ పేజీలో)

ఇండియా - పాక్‌ల మధ్య కార్యదర్శి స్థాయి చర్చలు

డిసెంబర్ తొమ్మిదవ తేదీన ప్రారంభం కాగలవని ఢిల్లీలో ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 6— తూర్పు ప్రాంతం నదులకు సంబంధించిన సమస్యలపై ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కార్యదర్శుల స్థాయి చర్చలు న్యూఢిల్లీలో డిసెంబర్ తొమ్మిదవ తేదీ జరుగుతాయని ఇక్కడ ప్రకటించబడింది.

తూర్పు ప్రాంతంలోని నదుల సమస్యలపై ప్రస్తుతం కొనసాగుతున్న సాంకేతిక స్థాయి చర్చలు సాధించిన అభివృద్ధిని సమీక్షించడానికి, సాంకేతిక స్థాయి చర్చలు త్వరగా పూర్తి చేయడానికి వీలయిన అవకాశాలు కల్పించడానికి, కార్యదర్శుల స్థాయి సమావేశం జరపాలని ఇండియా ప్రభుత్వం చేసిన సూచనను పాకిస్తాన్ ప్రభుత్వం అమోదించిందని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

తూర్పు పాకిస్తాన్‌లోని గంగా, కొబిడక్ నదీ ప్రాంతాలను భారతీయ ఇంజనీరు ఈ నెల 10 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు సందర్శించగలరని విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదలచేసిన ఈ ప్రకటన వల్ల తెలుస్తున్నది.

జూన్ నెలలో పాకిస్తాన్ ఇంజనీర్లు పరక్కా బారాజ్‌కు సందర్శించి వెళ్ళనదానికి బదులుగా ఈ పర్యటన ఏర్పాటు చేయబడింది.

కార్యదర్శుల స్థాయి సమావేశం కొన్ని రోజులపాటు జరుగుతుందని ప్రకటన తెలుపుతున్నది.

"ఇహ నన్ను బాధ పెట్టకు! వచ్చే ఏడేళ్ళలో తాగుడు పూర్తిగా మానేస్తానని శపథం చేస్తున్నాగా!"

శ్రీనిజలింగప్పపై గల అవినీతి ఆరోపణల దర్యాప్తుకు విజ్ఞప్తి

ఎ. ఐ. సి. సి. కి తీర్మానం సమర్పించడంలో తన చర్యకు శ్రీ హనుమంతయ్య సమర్థన

ఏనాజీ, నవంబర్ 6— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్పపై గల అవినీతి ఆరోపణల విషయమై దర్యాప్తు చేయించాలని కోరుతూ ఎ ఐ సి. సి కి ఒక తీర్మానాన్ని సమర్పించడంలో తన చర్యను శ్రీ కె. హనుమంతయ్య నేడు గట్టిగా సమర్థించారు.

తన ప్రవర్తన గురించి కేంద్ర క్రమశిక్షణ కమిటీచే దర్యాప్తు జరగాలని వర్కింగ్ కమిటీ గైకొన్న నిర్ణయం విషయమై తనకు అధికారికంగా తెలియజేయడం జరగలేదని శ్రీ హనుమంతయ్య నేడు పత్రికలవారికి తెలియజేశారు

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లుగాని, లేదా అనౌచిత్యం చేసినట్లుగాని తానుభావించడం లేదని శ్రీ హనుమంతయ్య చెప్పారు

కాంగ్రెసు అధ్యక్షునిపై శ్రీతుత్వంతో తాను అట్టి చర్యను గైకొనలేదని, కనీసం కాంగ్రెసు అధ్యక్షునిగా ఆయన ప్రవర్తనను సంబంధించినదిగా కూడా తాను అట్టి చర్య గైకొనలేదని శ్రీ హనుమంతయ్య వివరించారు.

లీకపాల్ స్థానాన్ని పరిపాలనా సంస్కరణల సంఘం చేసిన సూచనను మైసూరు ప్రభుత్వం అంగీకరించలేదని, అందువల్ల తాను అట్టి చర్యను గైకొనవలసి వచ్చినదని శ్రీ హనుమంతయ్య చెప్పారు.

అఖిల భారత మద్యనిషేధ మండలి అధ్యక్ష పదవి

డాక్టర్ సుశీలా నయ్యర్ రాజీనామా

కుప్పానగర్, నవంబర్ 6— అఖిలభారత మద్యనిషేధ మండలి అధ్యక్ష పదవికి కేంద్ర మాజీ ఆరోగ్యమంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ రాజీనామా చేసినట్టు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

నిన్న ఇక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో తాను ప్రతిపాదించిన మద్యనిషేధ తీర్మానానికి తెచ్చిన అధికార సవరణను ఆమోదించడం ద్వారా తాను గొప్ప తప్పిదం చేశానన్న అభిప్రాయంతో డాక్టర్ సుశీలా నయ్యర్ రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది.

1968 నవంబర్ 7 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక బహుళ విదియ
విదియ సా 2 29 రోహిణి : తె॥ 6 07
వర్జ్యం రా॥ 9 09 నుంచి 10 57 వరకు

1968 నవంబర్ 8 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక బహుళ తదియ
తదియ సా॥ 5 00 మృగశిర పూర్తి
వర్జ్యం: సా॥ 1 25 నుంచి 3 13 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రాజీ తీర్మానం

రాజీ పడడం కాంగ్రెసు సంస్థకు పట్టిన దౌర్బల్యాలలో ఒకటి. అది శాసనాల ఉల్లంఘనతో రాజీపడుతున్నది. క్రమశిక్షణ రాహిత్యంతో రాజీపడుతున్నది. పార్టీ ఫిరాయింపు దార్లతో రాజీపడుతున్నది అనినీతితో, అసమర్థతతో రాజీపడుతున్నది. అది రాజీపడనిది దేనితో?

అందుచేతనే, మొన్న గోవాలో ఎ ఐ సి సి సమావేశం మద్యనిషేధంపై చేసిన రాజీ తీర్మానం చేయడం ఆశ్చర్యం కలిగించదు. అది ఇటీవలి దాని ప్రవర్తనకు అనుగుణంగానే వున్నది.

గాంధీ శత జయంతి నాటికి మొత్తం దేశంలో మద్యనిషేధాన్ని పెట్టాలని శ్రీమతి సుశీలా నయ్యర్ ప్రతిపాదించిన అసలు తీర్మానం ఎట్టి గడువు పనికిరాదని తీర్మాన వ్యతిరేకుల వాదం.

చివరికి ఉభయులు రాజీపడ్డారు వచ్చే మూడేళ్ళలోనైనా సంపూర్ణ మద్యనిషేధానికి అంగీకరిస్తే తాను సంతృప్తిపడగలనని శ్రీమతి నయ్యర్ వెల్లడించారు. ఒక ఏడాదిలోనే సంపూర్ణ నిషేధం కావాలని అంత తీవ్రంగా వాదిస్తూ వచ్చిన ఆమె మూడేళ్ళ గడువును ఎలా ప్రతిపాదించారో?

మూడేళ్ళలో కాదు, ఏడేళ్ళలో సంపూర్ణ నిషేధాన్ని ప్రవేశపెట్టాలని శ్రీ సి సుబ్రహ్మణ్యం సవరణ ప్రతిపాదించారు చివరికి ఈ సవరణ నెగ్గింది అసలు గడువే పనికి రాదన్న వారు దీనికి ఎలా అంగీకరించారో?

ఏడేళ్ళ గడువును గడువుగా పరిగణించగలమా? రానున్న ఏడేళ్ళలో ఏమి జరుగుతుందో ఎవరికి తెలుసు? దేశం ఏ విధంగా వుంటుందో ఎవరు చెప్పగలరు? ఇప్పటి నాయకులలో ఎవరు వుంటారో, ఎక్కడ వుంటారో, అసలు కాంగ్రెసు కేంద్రంలోనైనా అధికారంలో వుంటుందో, వుండదో ఎవరు చూడవచ్చారు?

గడువు పనికిరాదన్న కాంగ్రెసువాదులు ఈ విషయం ఆలోచించే రాజీ తీర్మానానికి అంగీకరించివుండాలి. ఇటువంటి గడువులు నిర్ణయించడం, వాటిని తిరగదోడడం కాంగ్రెసుకు కొత్తకాదు దేశ శ్రేయస్సుకు ఇంతకంటె ముఖ్యమైన ఎన్నో వున్నాయి. వాటిపై ఏ నిర్ణయాలను కాంగ్రెసు అమలుచేయలేక పోయింది. ఏదో కారణం చెప్పి వాయిదా వేస్తూ పోయింది అందుచేత సంపూర్ణ మద్య నిషేధం వంటి అప్రధాన సమస్యపై నిర్ణయాన్ని ఏడేళ్ల తరువాత వాయిదావేయడం కిష్టమా? వేస్తే అబ్బురమా?

కాని, ఏడేళ్ళ గడువును నిర్ణయించడం ఎందుకు జరిగిందో తెలియదు పదేళ్ళ గడువనో, ఇరవై ఏళ్ళ గడువునో ఎందుకు నిర్ణయించలేదో? ఇరవై ఏళ్ళలో అమలుచేయకి పోయిన దాన్ని రేపు ఏడేళ్ళలో అమలుచేయడం సాధ్యమనే కాంగ్రెసు భావిస్తున్నదా?

కాంగ్రెసు ఆదర్శాలకు అంతులేదు. ఆచరణకు అసాధ్యమైన వాటిపై దానికి మోజు మరీ ఎక్కువ. వాస్తవ పరిస్థితులకు తమ ఆదర్శాలు ఎంత దూరంగా, ఎంత విరుద్ధంగా వుంటే అంత హెచ్చుగా వాటిని కాంగ్రెసు వాదులు వల్లె వేస్తారు. దానితో తమ బాధ్యత తీరిపోయిందని భావిస్తారు. తీర్మానాలు చేసిన తరవాత వాటి ముఖం చూచే కాంగ్రెసువాది ఒక్కడూ వుండడు. ఈ సంస్థను పట్టుకు పీడిస్తున్న దౌర్బల్యాలలో అది ముఖ్యమైనది. దాని నాయకుల వాగ్దానాలపట్ల, చిత్తశుద్ధిపట్ల ఇటీవలి కాలంలో ప్రజలకు విశ్వాసం సన్నగిలిపోవడానికి ఇదే ముఖ్య కారణం.

మధ్యంతర ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలలో

కొత్త పార్టీలు, వాటి విజయావకాశాలు

మధ్యంతరపు ఎన్నికలు ఎప్పుడు జరిగినప్పటికీ, చిన్న చిన్న పార్టీలకు అవకాశం లభిస్తుంది. సాధారణంగా అలాంటి ఎన్నికలలో జాతీయ ప్రాధాన్యంగల పక్షాలు కాక, స్థానిక ప్రాముఖ్యంగల సమస్యలే పైకివేస్తాయి. అందువల్ల, ఇలాంటి పార్టీల నాయకులకు మధ్యంతరపు ఎన్నికలలో లాభ పెరుగుతుంది. అయితే, బెంగాల్, యు. పి. బీహార్, పంజాబ్‌లలో జరిగే మధ్యంతరపు ఎన్నికలలో ఈ కొత్త పార్టీలకు రిమ్మ తిరిగే దెబ్బతగలవచ్చు.

ఎందువల్లనంటే ఈ రాష్ట్రాలలో మధ్యంతరపు ఎన్నికలు జరగడానికి గల కారణాలు స్థానికంగా కనిపించినప్పటికి, అవి అఖిల భారత ప్రాతిపదిక కలిగినట్టివే. ఈ నాలుగు రాష్ట్రాలలో కూడా కాంగ్రెసు వ్యతిరేక సంఘటనలకు పూర్తి అవకాశ మివ్వబడింది. ఈ ఐక్య సంఘటన లన్నింటికి పార్టీ మార్పిడులవల్లనే ప్రయోజనం కలిగింది. యు. పి. లో శ్రీ చరణ్‌సింగ్ కాంగ్రెసు నుంచి వైదొలగడంవల్లనే అక్కడ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఈ మూడు రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రాతికూల్యమే ప్రాతిపదికగాగల యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ప్రజలతో తమప్పగల భ్రమ పోగొట్టాయి. వారిలో విరాళ కలిగించాయి. ఈ విరాళవల్ల ఏర్పడిన పార్టీ మార్పిడులవల్ల బీహార్, బెంగాల్, పంజాబ్‌లలో ఫ్రంట్ ప్రభుత్వాలు పడిపోయాయి. యు. పి. లో తనకు నాయకుడుగా ఎవరు వుండాలన్న విషయమై ఏకీభావానికి రాలేక ఫ్రంట్ ఎతన మైనది.

వచ్చే ఫిబ్రవరిలో ఈ నాలుగు రాష్ట్రాలలోను మధ్యంతరపు ఎన్నికలు జరిగినప్పుడు ఈ కాంగ్రెసు వ్యతిరేకత ఎరీక్షకు పెట్టబడుతుంది. ప్రంటులను ఏర్పాటు చేసిన పార్టీలతోపాటు ప్రజలకు కూడా ఆ ప్రంటులపట్ల నైరాశ్యం ఏర్పడింది. కేవలం కాంగ్రెసు దూషణ ద్వారా ఏపార్టీ, లేదా వ్యక్తి మనగలగడం కష్టం, పార్టీకాని, వ్యక్తికాని తాము ప్రజల కోసం చేసింది ఏమిటో చెప్పగలగాలి. కాగా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారిగా కాంగ్రెసు, దాని ఆదర్శాలు కాక, కాంగ్రెసు ప్రతి ఎజెండా, దాని ఆదర్శాలు ఎరీక్షకు నిలవ నున్నాయి. అంతేకాక, సార్వత్రిక జనరల్ ఎన్నికల ఫలితంగా అవతరించిన కొత్త పార్టీలు(భారతీయ క్రాంతిదళ్ వంటివి) తాము ఎన్నికల తరువాత ఏమి చేయనున్నదీ స్పష్టం చేయవలసి వుంటుంది.

అయితే, తమపై వున్న ఈ బాధ్యతను కొత్త పార్టీలు గుర్తించడం లేదు. పశ్చిమ బెంగాల్‌లో ఐక్యసంఘటన ప్రధాన నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీ. ఎన్నికలకు ముందు శ్రీ అతుల్యఘోష్ కుతంత్రాలవల్ల కాంగ్రెసునుంచి వైదొలగవలసివచ్చిన ఈయన బంగ్లా కాంగ్రెసును స్థాపించారు. కాంగ్రెసులోని అధికార ముఠా పట్ల ఏవగింపు గలవారి కూటమే ఈ బంగ్లా కాంగ్రెసు అని స్పష్టం కావడానికి ఎంతో కాలం పట్లలేదు. కాంగ్రెసు నుంచి వైదొలగిన నాయకు లందరు ఎవరి బోయ్యిలు వారు పెట్టుకోసాగారు. తన మంత్రి వర్గ పతనానంతరం కమ్యూనిస్టులతోనే కలిసి వుండ

శ్రీ
కాత్యాయన్

డానికి శ్రీ అజయ్ ముఖర్జీ నిర్ణయించడంతో పరిస్థితిలో మార్పు వచ్చింది.

ఆయన తన బంగ్లా కాంగ్రెసునుభారతీయ క్రాంతి దళ్‌లో చేర్చారు. అయితే, కమ్యూనిస్టులతో ఆయన పొత్తును బి. టి. డి. అంగీకరించకపోయే సరికి ఆయన దాని నుంచి బయటికి వచ్చారు. ఈలోగా బంగ్లా కాంగ్రెసు నాయకులు తమ తమ పార్టీలను వేరే పెట్టుకున్నారు. ఉదాహరణకు. అన్నదమ్ములైన హుమాయూన్ కబీర్, జహంగీర్ కబీర్‌లు లోక్‌దళ్, నేషనల్ పార్టీలని సొంత పార్టీలను ఏర్పాటు చేసుకున్నారు. అలాగే డాక్టర్ పి. సి ఘోష్ కమ్యూనిస్టు వ్యతిరేక ప్రభుత్వాన్ని బలపరచడానికి ఇష్టం లేక కాంగ్రెసు నుంచి శ్రీ అతుఘోష్ వైదొలగి నేషనల్ డెమొక్రాటిక్ పార్టీని నెలకొల్పాడు. వీరందరు కూడా తామే కాంగ్రెసుకు నిజమైన వారసులమని విరూపించదలచుకున్నారు.

బీహార్ పరిస్థితి

కొత్త పార్టీల విషయంలో బీహార్ కూడా తక్కువ తినలేదు రామ్‌ఘర్‌రాజాకు చెందిన జనతా పార్టీ కొంచెంసేపు కాంగ్రెసులో, మరికొంతసేపు స్వతంత్రపార్టీలో, ఇంకా కొంచెంసేపు భారతీయ క్రాంతి దళ్‌లో వుంటూ వచ్చింది. ఈ పార్టీ రామ్‌ఘర్‌రాజా వ్యక్తిగత పలుకుబడిపై ఆధారపడినట్టిది. ఈరాజాకు తన మాజీసంస్థానంలో ఇప్పటికీ విశేషమైన పలుకుబడివుంది. ఆ ప్రాంతం వెలుపల తనకు పలుకుబడి వున్నదని ఆయనైనా చెప్పడంలేదు. ఈ భారతీయ క్రాంతి దళ్ ఎన్నికలకు ముందు చాలా బలీయంగావుంది. కాని, ఇప్పుడు దీనికి ఎలాంటి బలం లేదు. రామ్‌ఘర్ రాజా సమర్థన కూడా లేకపోవడంతో ఈ పార్టీకి పలుకుబడి చాలా వరకు క్షీణించింది.

ఇక ముఖ్యమంత్రి కావడానికి ఎస్. ఎస్. పి. నుంచి రాజీనామా చేసిన బి. పి. మండల్‌కు రాష్ట్రంలో పలుకుబడి లేదు. ఆయనకు పోటీగా మరొక కోషిక్‌దళ్ స్థాపించిన బి పి. జవహర్‌లాల్‌కు కొత్తగా పలుకుబడి లేదు. పోతే ఈ రాష్ట్రంలో కొంచెం పలుకుబడిగల పార్టీ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వినోదన దరూంధోలా ఎస్వాన్, లక్ష్మీనారాయణ్ సుధాంసులు స్థాపించిన లోక్ తాంత్రిక దళ్. ఇది కాంగ్రెసునుంచి రాజీనామా చేసిన వారితో ఏర్పడినా, తరువాత అధికారంలో వున్నా, దీనికి విశాలాయతగల పార్టీ అని పేరు వచ్చింది. బహుశా వచ్చే ఎన్నికలలో ఈ పార్టీ కాంగ్రెసు, కాంగ్రెసేతర ప్రంటుల మధ్య నిర్ణయాత్మకమైన స్థితిలో వుండవచ్చు.

యు పి.లో చరణ్‌సింగ్‌కు చెందిన భారతీయ క్రాంతిదళ్ అన్నింటికంటె పెద్దపార్టీ. తన సిద్ధాంతాలను వదలుకుని అధికారానికే అంటిపెట్టుకొనడానికి చరణ్‌సింగ్ విరాకరించడంవల్ల ఈ పార్టీ విలువ ఇంకా తగ్గలేదు. అయితే, పార్టీని విరిమ్మించడం చరణ్‌సింగ్ కైనా సాధ్యం కాదు. అందువల్ల, ఇది జాట్లు బాగా నివసించే పశ్చిమ యు. పి. లోనే బలంగా వుండగలుగుతుంది. పోతే, మరొక పార్టీ శ్రీ రామచంద్ర వికార్‌కు చెందిన కిసాన్ మజ్‌దూర్ పార్టీ. ఈయన మొదట ఫ్రంట్ నాయకుడు. చరణ్‌సింగ్ కాంగ్రెసు నుంచి వైదొలగి వచ్చినతరువాత ఈయన తనప్రంటు నాయకత్వాన్ని ఆయనకు యివ్వవలసి వచ్చింది. అయితే శ్రీ వికార్‌కు అంత పేరుప్రతిష్ఠలు లేనందున. ఈపార్టీ కికూడా వున్న కొద్దిపాటి బలం పశ్చిమ జిల్లాలో వున్నందున ఇది కూడా ఎంతవరకు పైకి రాగలదో చెప్పలేము. వాస్తవమేమంటే, జనసంఘానికి పలుకుబడి నన్నగిల్లినందున, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకే విజయావకాశాలు కానవస్తున్నాయి.

పంజాబ్‌లో లక్ష్మీసింగ్‌గిల్‌కు చెందిన జనతా పార్టీ వుంది. ఇది సంత్ అకాలీ దళ్ నుంచి చీరిపోయింది, ఈ పార్టీ ఇంకా బలం వుంజాకోవలసి వుంది.

నాగ విద్రోహులలో అతివాద వర్గానికి శృంగభంగం

కోహిమా, నవంబర్ 6— నాగవిద్రోహులలో ఎ. జడ్. ఫిజో నాయకత్వంలో నైనా అనుకూల వర్గానికి ఇద్దరు అగ్రనాయకులను అవహరించడంతో శృంగభంగం కలిగినట్టు చెదేమో పరిశీలనల వారి ప్రధాన కార్యాలయం నుంచి ఇక్కడికి అందిన వార్తలు తెల్పుతున్నాయి. భిన్నవర్గమైన "కైటో గ్రూప్"కు చెందిన అనుచరులు విన్నయాన్ని గెలిపే విధంగా అగ్రనాయకులను అపహరించడంతో అతివాద వర్గం కార్యకర్తలు పూర్తి గందరగోళ స్థితిలో పడ్డారు.

అయితే, తొలి వార్తలకు విరుద్ధంగా అపహృతులైన నాయకులు ఇంత పేరుకు తమ మనసును మార్చుకొనలేదని ఇక్కడ విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి. వారు ఇప్పటికీ స్వతంత్ర నాగభూమి కావాలన్న వాదానికి బద్ధులై వున్నట్టు, కమ్యూనిస్టు చైనాతో చెలిమిని వృద్ధి చేసికొనాలని అభిలషిస్తున్నట్టు ఈ వర్గాలు పేర్కొన్నాయి. క్రిందటి శుక్రవారం వారు కొత్త ప్రభుత్వాన్ని, పార్టీని ఏర్పాటు చేయడానికి విశ్వసించిన మితవాదుల సమావేశంలో వారు పాల్గొన లేదని కూడా తెలియ వచ్చింది.

భద్రత దృష్ట్యా ఇజ్రాయెల్ సరిహద్దు

ప్రధాని ఇస్కాల్ వివరణ

జెరూసలెం, నవంబర్ 6 — భవిష్యత్తులో ఎట్టి శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ ఏ విదేశ సేనలైనా జోర్డాన్ పశ్చిమ తీరానికి రావడాన్ని సహించబోమని నిన్న ఇజ్రాయెల్ ప్రధాని లెవీ ఇస్కాల్ ప్రకటించారు.

జోర్డాన్ నదిని భద్రతా సరిహద్దుగా అభివర్ణించడంలో ఇజ్రాయెల్ లక్ష్యం ఇదేనని పార్లమెంట్ సమావేశంలో శ్రీ ఇస్కాల్ స్పష్టీకరించారు.

జూన్ 22వ తేదీన తాను చేసిన రేడియో ప్రసంగంలో జోర్డాన్ నది ఇజ్రాయెల్ భద్రతా సరిహద్దుగా వున్నదని తాను వివరించినట్టు శ్రీ ఇస్కాల్ తెలియజేశారు.

పొడుగుడేశాలతో శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకొని ఆమోదయోగ్యమైన రాజకీయ పరిహద్దులను నిర్ణయించుకునేవరకు ఇప్పటి యుద్ధ విరమణ శ్రేణులలోనే తాము వుండగలమనికూడా తెలియచేసినట్టు ఆయన గుర్తుకు తెచ్చారు.

బాపట్ల మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్‌పట్ల అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన

బాపట్ల, నవంబరు 6— స్థానిక మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ కాకుమాను భావనారాయణకు వ్యతిరేకంగా నిర్వాహ రాహిత్య తీర్మానానికి 24 మందిలో 19మంది సంతకం చేసి పంపగా, ఒంగోలు సబ్ కలెక్టరు తీర్మానాన్ని పరిశీలించడానికి 21వ తేదీన కౌన్సిల్‌ను సమావేశపరచి, సభ్యులకు నోటీసులు జారీచేశారు.

కృష్ణాజిల్లాలో భారీవర్షాలు

పంటచేలపైగా నీరు ప్రవహిస్తున్న వైనం

పామర్రు ప్రాంతంలో 32 దుక్కుల వర్షపాతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పామర్రు, నవంబరు 6—

కృష్ణాజిల్లాలో నిన్న భారీ వర్షాలు పడినాయి. 24 గంటల వ్యవధిలో ఇంత వర్షం ఎన్నడు పడలేదని భావిస్తున్నారు.

బందరుతాలూకా అకుమర్రు మండలం. లాకువద్ద వర్షపు రీడింగు 419 05 మిల్లిమీటర్లు. బందరు కోటవద్ద 429.03, పామర్రులో 387, పీరంకిలాకులో 249, కంకిపాడులో 230.04, కమలాపురంలో 195, లక్ష్మీపురంలో 33, కోమటిగుంటలో 150, కంకిపాడులో 119, విజయవాడలో 113.03, విడుమోలులో 180.84ల మిల్లీమీటర్ల వర్షం పడినది.

బందరుకోట లాకు, అకుమర్రు లాకు, పామర్రులాకు రీడింగుల ప్రకారం అక్కడ వర్షం భారీగా వుంది, గాలిమాత్రం తక్కువని తెలుస్తున్నది.

లక్ష్మీపురం లాకువద్ద 33 మిల్లి మీటర్ల వర్షం పడినా, గాలి ఉధృతంగా వీచినట్టు తెలియ వచ్చినది.

పెక్కు ప్రాంతాలలో వర్షం భారీగాపడి, గాలి సామాన్యంగా వీచింది. కొన్ని ప్రాంతాలలో గాలి బాగా వీచి వర్షం భారీగా పడింది.

కృష్ణాజిల్లా తూర్పు తీరంలో వర్షం భారీగా పడినట్లు తెలుస్తున్నది.

పైరుకు దెబ్బ

పరిచేలవంటవంటి పైరు తిరగబడుతున్న తరుణంలో ఈ వర్షం పడింది. పరి చేలు పూర్తిగా పడిపోయాయి. చేలపై వర్షపు నీరు ప్రవహిస్తూ చేలు తెల్లగా కనపడ్తున్నాయి.

కోసి పనమీద వున్న "ఐ. ఆర్. 8" పరికి దెబ్బ అంటున్నారు. "24 నెంబరు" పరి పొట్టమీద వున్నది. ఇది పడిపోయినందువల్ల బాగా దెబ్బతింటుందని రైతులు బాధపడుతున్నారు.

కృష్ణాజిల్లాలో ఎక్కువ భాగం అక్కుర్ల పరి అవసరంవల్ల. దీనికి స్వల్ప నష్టం అంటున్నారు.

నేడు కూడ ఆకాశం మేఘావృతమై వర్షపు తుంపరులు పడుతూనే వున్నాయి. ఇంకా వర్షం పడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

కాల్వలను పూర్తిగా కట్టివేస్తున్నారు, అయినా ముదుగుమీద తొందరలో పోదన్న భీతి రైతాంగంలో ఎక్కువయింది.

ఈ సంవత్సరం వర్షాలు తక్కువై, 24 గంటల వ్యవధిలో 40 దుక్కుల వర్షం పడడం ప్రకృతి వైపరీత్యం అని అనుకుంటున్నారు.

పెక్కు చోట్ల ఇండ్లు, గోడలు, చెట్లు పడిపోయాయి.

పామర్రులో 32 దుక్కుల వర్షం

కృష్ణాజిల్లా పామర్రులో నిన్న భారీ వర్షం పడింది. ముఖ్యంగా నిన్న సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 7.30 గంటల వరకు; రాత్రి తొమ్మిది నుంచి 12 గంటల మధ్య—అరున్నర గంటల వ్యవధిలో 32 దుక్కుల వర్షం పడడం ఆశ్చర్యకరంగా వున్నది.

ఇంత తక్కువ వ్యవధిలో ఇంత భారీ వర్షం పడడం ఎన్నడు చూడలేదంటున్నారు.

పల్లపు ప్రాంతాలు జలమయమై పోయాయి. ఇళ్ళు భారీచేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళారు, పెక్కు ఇళ్ళు, గోడలు పడిపోయాయి. కొన్ని ఇండ్లలో మొలలోతు వర్షపునీరు నిలచింది.

చెరువులకు గండ్లుపడినాయి, రోడ్లపై నీరు ప్రవహిస్తున్నది,

గాలిమాత్రం పెద్దగా లేనందువల్ల భీభత్సం ఏర్పడలేదు. ఇంకా వర్షం పడుతూనే వున్నది,

పామర్రుకు ఏడు హరిజనవాడలు వున్నాయి. కూలి ప్రజలు పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నారు.

పదిలక్షల విదేశీ కరెన్సీ పట్టివేత

శాంతాక్రజ్ విమానాశ్రయం కస్టమ్స్ అధికారుల చర్య

బొంబాయి, నవంబర్ 6— స్విస్ విమానంలో జెనీవా వెడుతున్న ఒక ప్రయాణీకుని వద్ద ఇక్కడ శాంతాక్రజ్ విమానాశ్రయం కస్టమ్స్ అధికారులు పది లక్షల విదేశీ కరెన్సీ 1.3 లక్షలు ఖరీదు చేసే నవ్వులు, మాణిక్యాలు పట్టుకున్నారు.

కస్టమ్స్ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఎమ్. ఎల్. బద్వార్, ఇన్‌స్పెక్టర్ శ్రీ హోవండ్ ఈ కార్యక్రమం నిర్వహించారు.

కాంతిలాల్ షా అనే ఈ ప్రయాణీకుడు కీన్యాలో పుట్టిన భారతీయుడట. అతనివద్ద బ్రిటిష్ పాస్‌పోర్టు వున్నది.

ఇండియాలో షాలిష్ చేయబడిన వస్త్రాలు, మాణిక్యాలు రత్నాలను ఒక సూట్‌కేస్‌లో పెట్టుకొని తీసుకు వెడుతున్నాడట.

ఇతడు నైరోబీలో అయిదు కంపెనీలకు డైరెక్టరని తెలుస్తున్నది. ఇతని వయస్సు 27 సంవత్సరాలు. దర్యాప్తు జరిపే నిమిత్తం ఇతనిని నిలిపివేశారు.

ఉదక మండలంలో విద్యార్థులకు, రోడ్డు రవాణా సిబ్బందికి మధ్య కొట్లాట జరగగా నదిహారుమంది గాయపడ్డారు

"ప్రపంచంలోని అన్ని దేశాలు స్వాతంత్ర్యం పొందాలి"

పనాజీలో డాక్టర్ కున్హా స్మారక నిధిని ప్రారంభిస్తూ ప్రధాని ఉద్ఘాటన

పనాజి, నవంబర్ 6— ఇప్పటికి అన్ని తంత్రంగా మిగిలిపోయిన కొన్ని దేశాలు త్వరలోనే సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొంది ప్రపంచంలోని స్వతంత్ర దేశాలలో కలసిపోగలవన్న ఆశాభావం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న ఇక్కడ వెల్లడించారు.

శ్రీ టి బి. కున్హా స్మారకనిధికి ప్రారంభోత్సవంచేస్తూ ఆమె అన్ని దేశాలు స్వతంత్రదేశాలైనప్పుడే ప్రపంచంలో శాంతి నెలకొనగలదని అన్నారు.

డాక్టర్ కున్హా గోవా విమోదనోద్యమానికి తండ్రి వంటివారని ఆమె అభివర్ణించారు.

ఒక దేశభక్తుని పేర స్మారక సంస్థ నెలకొల్పే సమయంలో ఆయన దేనికోసం పోరాడారో ఆ విషయం మరువరాదని శ్రీమతి గాంధి వివరించారు.

గోవా లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ నకుల్ సేన్ సభకు అధ్యక్షత వహించారు. గోవా శాసనసభ స్పీకరు శ్రీ జి. వి. కామత్ సభికులకు స్వాగతం చెప్పారు.

"గోవాకు మహోజ్వల భవిష్యత్తు వున్నది. అయితే ఇక్కడి ప్రజలు బాగా కష్టపడాలి ఇప్పుడు శ్రమించకుండా భవిష్యత్తులో సుఖం అనుభవించలేము. నేడు మనం చేసిన పనికి రేపు ఫలితం పొందగలుగుతాము" అని శ్రీమతి ఇందిరా గాంధి తమ ప్రసంగంలో ఉద్బోధించారు.

డాక్టర్ కున్హా వారసులు ఆయన ఆస్థిని అమ్మి లక్ష పదివేల రూపాయలు సంపాదించారని. దానితో ఈ నిధి ఏర్పాటు చేశారని డాక్టర్ కున్హా మేనకోడలు శ్రీమతి బెర్తా బ్రగంగా వెల్లడించారు.

శ్రీమతి గాంధి అంతకుముందు మెనెజిస్ బ్రగంగా సంస్థలో ఆర్ట్ గ్యాలరీకి ప్రారంభోత్సవంచేసి మహాత్మాగాంధి విగ్రహానికి అనావరణ జరిపారు.

హైదరాబాద్‌లో చట్టబద్ధమైన రేషనింగ్

తిరిగి ప్రవేశపెట్టాలని సిటీ ఎస్. ఎస్. పి, విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— జంటనగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ తిరిగి ప్రవేశపెట్టాలని నగర సంయుక్త సోషలిస్టు పార్టీ కోరింది. మొన్న జరిపిన కమిటీ సమావేశంలో ఈ కోరికను వెల్లడిస్తూ తీర్మానం చేశారు.

పౌరక రేషనింగ్ మూలంగా పెక్కు చిక్కులున్నాయని అందువలన తిరిగి చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టడం అవసరమని తమ తీర్మానంలో కోరారు.

"మద్యనిషేధం, స్వర్ణ నియంత్రణలను రద్దుచేయాలి"

ఎ.ఐ.సి.సి. సమావేశంలో ఆంధ్ర సభ్యుడు శ్రీ నాయుడు సూచన

కుర్నూలనగర్, నవంబర్ 6— మద్య నిషేధం, బంగారంపై కంట్రోలు పూర్తిగా విఫలమైన దృష్ట్యా, ఆ రెండింటిని వెంటనే రద్దు చేయాలని ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన సభ్యుడు శ్రీ ఎన్.పి.సి. నాయుడు నిన్న ఎ ఐ సి.సి. సమావేశంలో గట్టిగా, కోరారు.

పూర్తిగా విఫలమైన విధానంపై ప్రజాధనాన్ని దుర్వినియోగం చరచడం అవివేకమని ఆయన అన్నారు.

ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొనకుండా తొందరపడి విధానాల అమలుకు ఎ. ఐ. సి. సి. ప్రయత్నించరాదని కూడా శ్రీ నాయుడు హెచ్చరించారు.

మద్యనిషేధంపై సవరించినతీర్మానానికి వ్యతిరేకతను వ్యక్తంచేసిన ముగ్గురిలో శ్రీ ఎన్. పి సి. నాయుడు కూడా వున్నారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులకు కొబ్బరి నీరు

కుర్నూలనగర్, నవంబర్ 6— కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో నిన్న మధ్యాహ్నం మద్యనిషేధం గురించి చర్చిస్తున్న సమయంలో సభ్యులందరికీ చల్లని కొబ్బరి నీరును ఇవ్వడం జరిగింది.

మామూలుగా టీ గాని కాఫీ గాని సభ్యులకు ఇస్తుండేవారు. కాని ఇందుకు బదులుగా కొబ్బరి బొండాలనిచ్చి అనీటిని అందరికీ అందజేశారు.

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. జగన్మోహనరెడ్డి కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారిని నియమించారు.

శ్రీయుతులు ఎస్. వెంకటరామరెడ్డి, ఎమ్. వీరమల్లప్ప, ఉపాధ్యక్షులు. శ్రీ కె. ప్రభాకర రెడ్డి, ప్రధాన కార్యదర్శి, శ్రీయుతులు చెన్నారెడ్డి, కొండా సత్యనారాయణ రెడ్డి, ఎమ్. మాణిక్యరావు, ఎ. అనంతరెడ్డి, విశ్వనాథం, ఎన్. సీతారామరెడ్డి, కె. సుదర్శనం, ఆర్. అనంతరెడ్డి, స్వరాజ్, బస్వంత్‌రెడ్డి, ప్రేమయ్య, మోహనరెడ్డి, శ్రీమతి లక్ష్మీబాయి, శ్రీమతి సుమిత్రాదేవి సభ్యులు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ కోశాధికారిగా శ్రీ ఎం. భోజ్ రెడ్డి వ్యవహరిస్తారు

జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులందరు కార్యవర్గ సమావేశానికి హాజరుకావడానికి శాశ్వత ఆహ్వానితులు.

శ్రీ హరీంద్రనాథ్ చటోపాధ్యాయకు సన్మానం

హైదరాబాద్‌లో జరపాలని శ్రీ విశ్వేశ్వరరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— ప్రపంచ తెలుగు మహాసభలు సన్నాహక సంఘం కన్వీనర్ శ్రీ డి. విశ్వేశ్వరరావు, విద్యామంత్రి శ్రీ ఏ వి. నరసింహారావుకు ఒక మెమొరాండం సమర్పిస్తూ, గొప్ప దేశభక్తుడు, కవి అయిన శ్రీ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ సాహిత్య వ్యాసంగం ప్రారంభించి 50 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా హైదరాబాద్‌లో సన్మానం జరపాలని కోరారు.

ఈ సన్మాన ఉత్సవాల నిర్వహణ నిమిత్తం పౌరుల సంఘం ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. ఈసందర్భంగా శ్రీ చటోపాధ్యాయకు పద్మ బహుమతి చేయాలని ఆయన కోరారు.

శ్రీ హరీంద్రనాథ చటోపాధ్యాయ హైదరాబాద్‌లో జన్మించారు.

హైవేస్ ఉద్యోగుల కోర్కెలు

త్వరలో తీర్చని పక్షంలో నిరాహార దీక్ష ప్రారంభిస్తానని లక్ష్మీదాస్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— రాష్ట్ర హైవేస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఏ. లక్ష్మీదాస్, ఎత్తుల్లం ఉద్యోగుల కోరికలను దినెందలోగా తీర్చని ఎడలో తాము నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించగలమని ప్రకటించారు.

వేతనాలను సవరించాలని, వేతనాల హెచ్చింపుకు అవరోధం కల్పిస్తున్న అడ్డంకులను తొలగించాలని ఉద్యోగులు కోరుతున్నారు

మద్రాసుకు తిరిగి శ్రీ అన్నాదురై ఆగమనం

విమానాశ్రయం వద్ద అఖండ స్వాగతం

మద్రాసు నవంబర్ 6— గొంతుకేన్సర్ వుండుకు న్యూయార్క్‌లో శస్త్ర కిల్ప పొందిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేటి ఉదయం ఇక్కడకు తిరిగి వచ్చారు

విమానాశ్రయంవద్ద గుమికూడిన అరువేలమంది ప్రజలు అన్నా వర్ధిల్లాలి అని నినాదాలుచేస్తూ ముఖ్యమంత్రికి స్వాగతం చేపారు

విమానం దిగగానే శ్రీ అన్నాదురైకి మద్రాసు గవర్నర్ శ్రీ ఉజ్జల్‌సింగ్ ఆయన ఎతిమణి అభినందనలు తెలిపారు

తన మంత్రివర్గ సహచరులు ఇతర మిత్రులు సమర్పించిన పూలమాలను ముఖ్యమంత్రి ఒడినవ్వులో స్వీకరించారు

రాయబార కార్యాలయోద్యోగులు

సోవియెట్ రష్యా అవతరణ 51 వ వార్షికోత్సవాలు

* "ఆంధ్రజ్యోతి" ప్రత్యేకానుబంధం *

ఇండియాకు రష్యా చేస్తున్న సహాయం

లెనిన్ మహాశయుని ఆదేశాన్ని పాటిస్తూ సోవియెట్ యూనియన్ ఇప్పుడు 8.5 వర్ధమాన దేశాలలో 634 పారిశ్రామిక సంస్థలను నిర్మించడంలోనో, విస్తృతపరచడంలోనో సహాయపడుతోంది ఇవన్నీ ప్రధానంగా విద్యుత్తు, ఉక్కు, నూనె, భారీయంత్ర నిర్మాణాలకు సంబంధించినవే. జాతీయ ఏజన్సీలకు శిక్షణ ఇవ్వడానికి విశేషకృషి జరుగుతున్నది. సోవియెట్ సహాయంతో 70 విద్యాసంస్థలు ప్రారంభింపబడ్డాయి అదిగాక సహకారం పాగిస్తున్న కాలంలో సోవియెట్ నిపుణులు అయా పరిశ్రమ కర్మాగారాలలోనే 1 50.000 మంది నిపుణ కార్మికులను,సాంకేతికశిక్షితులనుతయారు చేశారు. వర్ధమాన దేశాలలో సోవియెట్ ఆర్థిక సాంకేతిక సహాయాన్ని ఎక్కువగా పొందుతున్న దేశాలలో భారతదేశం ఒకటి.

ఏడాదికి మిలియను టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే శక్తికో భిలాయ్‌లో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించేందుకు ఆర్థిక-సాంకేతిక సహకారం కోసం రెండుదేశాల ప్రభుత్వాలు 1955 ఫిబ్రవరి రెండున చేసుకొన్న ఒప్పందంలో ఈ సహకారం ప్రారంభమయింది. అనాటి నుంచి భారత ఆర్థిక అభివృద్ధిలో ఈ సహకారం ఒక ప్రధాన అంశం అయింది. అది దేశం స్వాతంత్ర్యాన్ని దృఢపరిచేందుకు, ప్రజా వంశేమాన్ని మెరుగుపరచేందుకు సాయపడుతున్నది.

లోహపరిశ్రమ, ఇంజనీరింగ్, విద్యుత్తు నూనె వంటి నిర్జీవాత్మక కీలక పరిశ్రమలలో సోవియెట్ యూనియన్ ఆర్థిక-సాంకేతిక సహాయం చేయడం వలన దేశం వేగంగా పారిశ్రామికం కావడానికి భౌతిక ప్రాతిపదికలను సమకూరుస్తుంది. దేశ ఆర్థికాభివృద్ధికీ, ప్రజల జీవన స్థాయిని పెంపు చేసేటందుకు విశేషావకాశాలు కలిగిస్తుంది.

ఈ సహకారం ఫలితాలు అప్పుడే కనిపిస్తున్నాయి. ఈ వేళ భారత దేశం 66 పెద్దపరిశ్రమలను, తదితర ప్రాజెక్టులను నిర్మించుకోవడంలో సోవియెట్ యూనియన్ సాయం పొందుతూంది. వానిలో చాలా భాగం అప్పుడే పని ప్రారంభించాయి కూడా.

భారత దేశంలో లభ్యం కావి. పారిశ్రామిక సాధన సామగ్రివి, ఇతర వస్తువులనూ పంపి దాని ఖరీదు చెల్లించేందుకూ. సాంకేతిక సహాయం ఇవ్వడానికై భారత దేశానికి పంపిన సోవియట్ నిపుణులకు ఇవ్వవలసిన వేతనాలు కోసమూ, సోవియట్ యూనియన్‌లో భారతీయ నిపుణుల శిక్షణ కయ్యే ఖర్చుల కోసమూ సోవియెట్ యూనియన్ ఎంతో అనుకూలమైన షరతులతో రుణాలిచ్చింది ఆ పరిశ్రమల నిర్వహణలో భాగం కావాలనిగాని, లాభాలలో వాటా

శ్రీ

ఎస్. స్కాచ్‌కోవ్

(సోవియట్ యూనియన్ విదేశీ ఆర్థిక సంబంధాల ప్రభుత్వసంఘంఅధ్యక్షుడు)

కావాలనిగాని, ఆ వస్తువుల ఎగుమతులపై నిషేధాలు పెటేగాని తాను యిచ్చిన రుణాలకు షరతులు పెట్టవేదు.

భిలాయ్, బొకారోలు

లోహ పరిశ్రమ విషయంలో, భిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి శక్తిని ఇంకా పెంచడం ద్వారా సోవియట్ యూనియన్ భారత దేశానికి సహాయం చేస్తున్నది. ప్రస్తుతం ఈ కర్మాగారం ఉత్పత్తి శక్తి ఏడాదికి 2.5 మిలియన్ల టన్నులు. 1966 డిసెంబరు 10న సోవియెట్-భారత దేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దీనిని ఏడాదికి 3.2 మిలియన్ల టన్నులు ఉత్పత్తి చేసేటట్లు విస్తృత పరుస్తారు.

1965 జనవరి 25న చేసుకొన్న ఒప్పందం ప్రకారం సోవియెట్ యూనియన్ బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణానికై భారత దేశానికి సహాయం చేస్తున్నది ప్రథమంలో దీని ఉత్పత్తి శక్తి ఏడాదికి 1.7 మిలియన్ల టన్నుల ఉక్కు. దానిని రెండోదశలో ఏటా నాలుగు మిలియన్ల టన్నులు ఉత్పత్తి చేయగలిగినట్టు పెంపొందిస్తారు.

యంత్ర నిర్మాణ పరిశ్రమలు

పెద్ద పెద్ద యంత్ర నిర్మాణ పరిశ్రమలను నిర్మించడానికి కూడా సోవియట్ యూనియన్ సహాయం చేస్తున్నది దేశం తూర్పుభాగంలో అంటే పశ్చిమ బెంగాల్, బీహారులలో బ్రహ్మాండమైన ఇంజనీరింగ్ పరిశ్రమలు నిర్మింపబడుతున్నాయి. రాంచీలో భారీ యంత్ర నిర్మాణ కర్మాగారమూ, దుర్గాపూర్‌లో బొగ్గు తవ్వకం యంత్రాల కర్మాగారమూ నిర్మింపబడ్డాయి.

ఉత్తర ప్రదేశ్‌లోని హర్‌ద్వార్‌లో భారీ విద్యుత్సరికరాల కర్మాగారం అన్ని విభాగాలలోను నిర్మాణం త్వరగా సాగుతూంది. ఇది సంవత్సరానికి 2.7 మిలియన్ కిలోవాట్ల జనన శక్తిగల టర్బయిన్లను, జనరేటర్లను (ఆవిరితోనూ, జలశక్తితోనూ నడిచేవానిని) 5.15.000 కిలోవాట్ల జనన శక్తిగల ఎలిక్ట్రిక్ మోటార్లనూ ఉత్పత్తి చేస్తుంది.

నూనె సహజవాయు పరిశ్రమ

సోవియెట్, భారతీయ నిపుణుల ఉమ్మడి కృషి నూనె నిధుల పరిశీలనలోనూ, నూనె, సహజవాయువుల త్రవ్వకంలోనూ విశేష విజయాలనే సాధించింది. లాభకరంగా ఉత్పత్తి చేయగల నూనె, సహజ వాయువుల బావులు 14 కనుక్కొబడ్డాయి.

నూనె విచ్చే ప్రాంతాలు భారత దేశంలో లేవనీ, కనుక నూనె కోసం జరిపే అన్వేషణ పృథ్వీశమేనని విదేశీ నూనె గుత్తకంపెనీలు బాగా ప్రచారం చేసి పెట్టినదీ నట్టి బూటకమని స్పష్టపడిపోయింది.

ప్రస్తుతం గుజరాత్, అస్సాం,పంజాబ్, మద్రాసు, పశ్చిమ బెంగాల్‌లలో నూనె త్రవ్వకం పని సాగుతూంది.

సోవియెట్ పరికరాలూ, సహాయంతో అంక్లేశ్వర్ నూనె గనులు బాగా ఉత్పత్తిలో పడ్డాయి.

ఏడాదికి ఒక్కొక్కటి మూడు మిలియన్ల టన్నుల నూనెను శుద్ధి చేయగల రెండు కర్మాగారాలను బరౌనీ, కోయాలీలలో నిర్మించుకొనేందుకు భారతదేశానికి సోవియెట్ యూనియన్ సాయపడుతుంది. అప్పుడే ఇవి ఒక్కొక్కటి ఏడాదికి రెండు మిలియన టన్నుల నూనెను శుద్ధి చేయగలిగేంతవరకు వచ్చాయి. కిరోసిను, పెట్రోలు దగ్గర నుంచి జెట్ ఇంధనమూ, డిటుమెన్

(మిగతా 6 వ పేజీలో)



సోవియెట్ రష్యా నిర్మాత లెనిన్

అక్టోబర్ విప్లవవిజయం

51 సంవత్సరాల తర్వాతకూడా అక్టోబర్ సోషలిస్టు మహావిప్లవం అది జరిగిన కొత్తలో ఆకర్షించినంతగానూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తూంది. మానవజాతి సామాజిక ఆర్థికాభివృద్ధి మీద దాని ప్రభావం పూర్వాధికంగా బలంగానూ, అంతకన్న సమగ్రంగానూ వుంది.

ఈ మధ్యకాలంలో సాంకేతికంగా జరిగిన పరిణామాలను తెలుసుకోదలచేవారు ఒక్క విషయాన్ని ముందు గమనించవలసి వుంటుంది, ఆర్థికంగా పెద్ద దేశాలలో చాలా అట్టడుగుస్థానంలో వుండిన విప్లవ పూర్వపు రష్యా నేడు ప్రపంచంలో కల్లా మహా బలిష్టములయిన రాజ్యాలలో ఒకటయింది.

సోవియెట్ యూనియన్ పొందిన ఆసాధారణ విజయాలను కొందరు బూర్జువా సిద్ధాంతవేత్తలు ఒప్పుకొంటారు, అయితే, రెండోవైపున వానికి సోషలిస్టు విప్లవం కారణం కాదంటారు. విజ్ఞాన శాస్త్ర, సాంకేతికాభివృద్ధి దానికి కారణమని వారి అభిప్రాయం. పెట్టుబడిదారీ ప్రపంచానికి చలనం వుండదనే భ్రమతో సంతృప్తి పడగోరే వారికి ఈ మాదిరి వాదాలు సరిపడతాయి. ఇతఃపూర్వపు జారిస్ట్ రష్యా ఈ దశకు అభివృద్ధి పొందడంలో విజ్ఞాన శాస్త్రమూ, సాంకేతిక శాస్త్రమూ పెద్ద పాత్రమ నిర్వహించాయి. ఎవ్వరూ కాదనరు. కాని, ఆ రెండింటిని కార్యరూపంలోకి తెచ్చినది ప్రజలు. ఆ ప్రజలను కదిలించడానికి బ్రహ్మాండమైన ప్రోత్సాహం వుండాలి, అక్టోబరు సోషలిస్టు విప్లవం ఆ ప్రోత్సాహం యిచ్చింది.

నూతన శకారంభం

పెట్టుబడిదారీ విధానం మానవ జాతిని ప్రతిష్టంభనలో పెట్టింది. దానినుంచి బయటపడే మార్గం చూపడమూ, అతిముఖ్యమైన సామాజిక సమస్యల పరిష్కారానికి సరియైన మార్గం చూపడమూ - ఇదీ లెనినూ, బోల్షివిక్కులూ చరిత్రకు చేసిన గొప్పసేవ. సమాజంలోని పీడిత ప్రజలకు కేవలమూ నూతనములైన రాజకీయ, ఆర్థిక భవిష్యత్తులను అక్టోబరు విప్లవం కనబరచింది. విస్తృత ప్రజానీకాన్ని రాజకీయ జీవితపు పెనుసుడిగాలిలోకి లాగింది. ప్రజలలో అంతవరకు అణగివడివున్న బలీయమైన శక్తిని మేల్కొలిపింది. దీనికి జీవితరంగంలన్నిటినీ సమగ్రంగా విప్లవాత్మకం చేయవలసివుంటుంది.

ఆర్థిక రంగంలో అక్టోబరు విప్లవం - ఉత్పాదక సాధనాలపై ప్రజల యాజమాన్యమూ, ప్రజల పాదార్థిక సంక్షేమాన్ని మెరుగువరచేందుకు ఉత్పత్తి శక్తులను ప్రణాళికాబద్ధంగా వృద్ధి పొందించడమూ అమలుజరిగే శకాన్ని ప్రవేశపెట్టింది. సామాజిక, రాజకీయ రంగంలో ఒక మనిషిని వేరొకడు పీడించడాన్ని, అన్ని రకాల సామాజిక, జాతీయ పీడనను రద్దు పరుస్తూ ప్రకటన చేసింది. నూతన తరహా రాజ్యాంగాన్ని, సోవియెట్ సోషలిస్టు రాజ్యాన్ని నిర్మించింది. నూతన తరహా ప్రజాతంత్రాన్ని-ప్రజల కోసం పనిచేసే ప్రజాతంత్రాన్ని- నెలకొల్పింది. సోషలిజమ్, శాంతి ప్రజలలో సమానత్వం, పౌభ్రాతృత్వం అనే మహదాశయాలను ప్రకటించి, దానిని అమలులో పెట్టింది. సిద్ధాంత, సాంస్కృతిక రంగంలో అక్టోబరు విప్ల

మిగతా 6 వ పేజీలో)

విప్లవ వార్షికోత్సవ నినాదాలు: రష్యా కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

రష్యాలో (నవంబరు 7) జరిగిన అక్టోబరు సోషలిస్టు మహా విప్లవం 51 వ వార్షికోత్సవానికై సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సంప్రదాయకంగా విజ్ఞప్తి ప్రకటించింది. అతి ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలమీదను. సోవియెట్ యూనియన్ ఆంతరిక జీవిత సమస్యల మీదను అది 55 విజ్ఞప్తులను యిచ్చింది.

"సోషలిజం, కమ్యూనిజంల విజయం కోసం జరిపే పోరాటంలో అన్నిదేశాల శ్రామిక ప్రజలకు ధృవతారా. శాశ్వత జీవంత అంతర్జాతీయ సిద్ధాంతం అయిన మార్క్సిజమ్—లెనినిజమ్ జిందాబాద్.

"మానవజాతి కలగంటున్న కమ్యూనిజాన్ని ఈ భూమిమీద స్థిరపరచేందుకై సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్న, యావత్తు కార్మిక ప్రజలకు కార్మికవర్గానికీ సమరశీల అగ్రగామిదళాలు. కమ్యూనిస్టు వర్కర్సు పార్టీలకు సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సోదర అభినందనలు తెలుపుతున్నది. మార్క్సిజమ్—లెనినిజం, శ్రామికవర్గ అంతర్జాతీయత ప్రాతిపదికగా యావత్తు ప్రపంచంలోని కమ్యూనిస్టుల ఐక్యత, సమన్వయ భావమూ బలపడాలని ఎలుగెత్తి చెబుతున్నది." సామ్రాజ్య వాదం దుర్మార్గమణ, దౌర్జన్య. యుద్ధ విధానానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులన్నీ ఐక్యం. సమన్వయం పొందాలని గట్టిగా చెబుతున్నది.

ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ప్రజల మద్దతేంది అనేక విజ్ఞప్తులు చేసింది శ్రామిక ప్రజల రాజకీయ. సామాజిక. ఆర్థిక హక్కుల కోసం. సోషలిస్టు అదర్శాల విజయం కోసం గుత్త పెట్టుబడులకు వ్యతిరేకంగా నిస్వార్థంగా పోరాడుతున్న పెట్టుబడిదారీ దేశాల శ్రామిక వర్గానికీ-సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటి సోదర అభినందనలు తెలుపుతుంది.

ఇండియాలో రష్యా రాయబారి నికొలాయ్ పెగోవ్

"వేద్నా కాముక వియత్‌నామ్ ప్రజలపై దోపిడీ. దుర్మార్గమణయుద్ధం వెంటనే మానవలసిందిని, ప్రపంచ ప్రజలారా! అమెరికాను గట్టిగా దిమాండు చేయండి! వియత్‌నామ్‌నుంచి అమెరికన్ సామ్రాజ్యవాదులు తొలగిపోవాలి" అని ఒక నినాదం కోరుతున్నది.

ఫెడరల్ జర్మన్ రిపబ్లిక్ ప్రతీకార వాదానికీ, నయా-ఫాసిజానికి వ్యతిరేకంగా పశ్చిమ జర్మన్ వైధికవాదులకు అణ్యాయవాదాలు అందడానికి వ్యతిరేకంగాను పోరాడవలసిందిగా ప్రపంచం ప్రజలను కోరాడు.

ఇజ్రాయెల్ దుర్మార్గమణ సేనలు అక్రమిత అరబ్ భూభాగాలను ఖాళీ చేసేందుకు, సామ్రాజ్యవాద దుర్మార్గమణలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అరబ్బు దేశాల ప్రజలతో సోవియెట్ ప్రజల సమైక్యత దృఢపడాలని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ కోరింది.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సోషలిస్టు దేశాల ప్రజలను అభినందిస్తూంది. సోషలిస్టు ప్రపంచ వ్యవస్థను మెచ్చుకొంటున్నది. మైత్రీ భావాన్ని, ఐక్యతను వృద్ధి పొందించేటందుకు, సోదర సంబంధాలు ఇతోధికంగా వృద్ధి పొందించేటందుకు కృషి జరపవలసిందిగా సోషలిస్టు దేశాల శ్రమిక ప్రజలను కోరింది. "సోషలిజానికి శత్రువులయిన వారు చేసే కుట్రలను కనిపెట్టి వుండండి"

తరుణ ఆసియా రాష్ట్రాల ప్రజలకు, స్వేచ్ఛా, ఆసియా స్వాతంత్ర్యమూ కోరుకు పోరాడుతున్న వలస, పరాధీన దేశాల ప్రజలకు, అభివృద్ధి నిరోధపు సామ్రాజ్యవాదులకు మైత్రీ భావాన్ని, ఐక్యతమ వృద్ధి పొందించేటందుకు, సోదర సంబంధాలు ఇతోధికంగా వృద్ధి పొందించేటందుకు కృషి జరపవలసిందిగా సోషలిస్టు దేశాల శ్రమిక ప్రజలను కోరింది. ఆసియా రాష్ట్రాల ప్రజలకు, స్వేచ్ఛా, ఆసియా స్వాతంత్ర్యమూ కోరుకు పోరాడుతున్న వలస, పరాధీన దేశాల ప్రజలకు, అభివృద్ధి నిరోధపు సామ్రాజ్యవాదులకు మైత్రీ భావాన్ని, ఐక్యతను వృద్ధి పొందించేటందుకు, బందిఖానాలలో దిగబడిపోతున్న స్వాతంత్ర్య యోధులకు ఆ విజ్ఞప్తులలో అభినందనలు తెలుపబడ్డాయి సోషలిస్టు శక్తుల, జాతీయ విముక్తి పుర్వమాశక్తుల మైత్రినిబలపరచాలనిఎలుగెత్తి నినదించింది.

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహావిప్లవం
51 వ వార్షికోత్సవం సందర్భమున

* మా అభినందనలు *

శ్రీ జయలక్ష్మి టుబాకో కంపెనీ (ప్రై) లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు : టుబాకో కాలనీ. గుంటూరు-1 (సౌత్ ఇండియా)

(టుబాకో గ్రోయర్సు, ఎక్సుపోర్టర్సు మరియు రిడ్రయిర్సు)

గ్రామ్సు : GOGINENI
మేనేజింగ్ డైరెక్టరు
శ్రీ గోగినేని నాగేశ్వరరావు,
డైరెక్టర్సు :
శ్రీ గోగినేని కనకయ్య
శ్రీ రాయపాటి సాంబశివరావు,
శ్రీ లీలా వెంకటసుబ్బయ్య.

బ్రాంచీలు :
చిలకలూరిపేట, మేదరమెట్ల, త్రోవగుంట, మద్దిపాడు, టంగుటూరు, నేతివారిపాలెం, గుంటూరు, తాడికొండ, కంచికచర్ల, రాజమండ్రి (ముగ్గళ్ళ).

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహావిప్లవం 51 వ వార్షికోత్సవం సందర్భమున

★ మా అభినందనలు ★

నవభారత్ ఎంటర్‌ప్రైజెస్ (ప్రై) లిమిటెడ్

రికగ్నైజ్‌డ్ "ఎక్స్‌పోర్టు హౌస్" బై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

రిజిష్టర్డ్ ఆఫీసు : హైదరాబాద్

బ్రాంచి ఆఫీసులు :

కొచ్చిన్, మద్రాసు, గుంటూరు, కలకత్తా, న్యూఢిల్లీ, బొంబాయి, ఆగ్రా, మరియు డసల్‌డార్ఫ్ (పశ్చిమ జర్మనీ)

టెలిగ్రామ్స్ : 'NEVENTER'

టుబాకో, టీ, కాయిర్ ప్రోడక్ట్స్, నేనరు, లెమన్‌గ్రాస్ ఆయిల్, షర్టులు మరియు పాదరక్షలు ఎగుమతిదారులు.

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహా విప్లవం 51 వ వార్షికోత్సవం సందర్భంలో
మా శుభాకాంక్షలు

కొల్లాతిరుపతిరాయుడు &
చాగంటి కోనయ్య
టుబాకో రిడ్రైయర్స్ & ఎక్స్‌పోర్టర్స్
టుబాకో కాలనీ, గుంటూరు-1.
(సౌత్ ఇండియా)
P. B. No. 37 టెలిఫోన్స్ : 751 & 715
టెలిగ్రామ్సు & కేబుల్స్ : TABDEALERS
కోడ్ : BENTLEY's Complete Phrase

అక్టోబర్ విప్లవ విజయం

(3 వ పేజీ తరువాయి)

వంతో మార్క్సిస్టు-లెనినిస్టు రాష్ట్రీయ సిద్ధాంతానికి ప్రాచుర్యం ఏర్పడింది. గతంలో ఆ రంగంలో కలిగిన మహా విజయాలను ఉపయోగించుకొని నూతన సోషలిస్టు సంస్కృతిని సృష్టించింది.

సుప్రసిద్ధ ఫ్రెంచి రచయిత అనతోల్ ఫ్రాన్స్ ఒకమారు ఇలా అన్నారు : "యూరప్‌లో న్యాయం అన్నదానికి ఇంకా మిత్రులెవరన్నా వుంటే మానవ చరిత్రలో ప్రప్రథమ ఎర్యాయం ప్రశాంతిం కోసం పనిచేసే ప్రజల ప్రభుత్వాన్ని నెలకొల్ప ప్రయత్నించిన ఈ నివ్వవం ముందు తలవంచ వలసివుంది. అనుకూల పరిస్థితులుంటే రష్యా అంతటా మొలకెత్తి గల నిశ్వాసను అది వెదజల్లింది. ఏదో ఒక రోజున యూరపును కూడా పరివర్తం చెయ్యగలదు". అనతోల్ ఫ్రాన్సు మానవ మన సత్వాన్ని అర్థం చేసుకున్న దిట్ట. అదే వృత్తిగనక ఆయన అక్టోబరు నివ్వవం పట్ల మానవుని దృక్పథాన్ని అంచనా వెయ్యగలిగారు.

అయితే, అక్టోబరు విప్లవ వీజాలు యూరప్, ఆసియాలలోనేగాక యితర ఖండాలలో కూడా రాజకీయ, సిద్ధాంత పరిణామాలను యివ్వ గలుగుతాయని ఆయన కూడా వూహించ లేక పోయారు.

ఏతయ్యేళ్ళ క్రితం బోల్షివిక్కుల ఈ నూతన ప్రయోగం ఎంత త్వరగా విఫలమవుతుందని తరచు ప్రశ్నించేవారు. 30 ఏళ్ళ క్రితం సోషలిజమ్ ఎంత కాలం పనిచేస్తుందని అడిగేవారు. పదేళ్ళక్రితం సోషలిజమ్ బాగా పనిచేస్తుందా అన్న ప్రశ్న వచ్చింది. ఇప్పుడు - పెట్టుబడిదారీ విధానం కన్న సోషలిజమ్ బాలా బాగా ఎలా పని చేస్తుందని పదేపదే ప్రశ్నిస్తున్నారు.

అక్టోబరు విప్లవంపట్ల దృక్పథంలో వచ్చిన మార్పులే ఈ ప్రశ్నలలో వచ్చిన మార్పులకు కారణం. ఈనాటి మన ప్రపంచంలో సామ్రాజ్యవాద సిద్ధాంతవాదులు కూడా "పెట్టుబడిదారీ విధానం" అనే మాట నెత్తడంలేదు. పైగా వివిధ రాజకీయ పార్టీల కార్యక్రమాలలో అసంబద్ధక రూపాలలో సోషలిజం అనే మాట తరచు కనబడుతుంది. పెట్టుబడిదారీ పత్రికలు "బోల్షివిక్ కోధన" అని తరచు పేర్కొనే సోషలిస్టు విప్లవం ప్రపంచంలో సామాజికాభివృద్ధి మీద నానాటికి అధికమైన, విద్వయాత్మక ప్రభావంగల విజయమైన బలీయమైన అంశంగా ప్రతిచోటా గుర్తించబడుతుంది.

కజక్‌స్తాన్‌లోని అల్మా-అటిన్‌స్కీ ప్రభుత్వ పొగాకు ఉత్పత్తి కేంద్రం

వ్యవసాయరంగంలో రష్యా అభివృద్ధి

సోవియెట్ యూనియన్ కేంద్ర వాతావరణ పరిశీలన సంస్థ లెక్కప్రకారం గత 85 ఏళ్ళలో ప్రస్తుత సోవియెట్ యూనియన్‌లోని వివిధ భాగాలు 21 సార్లు అనావృష్టికి గురి అయ్యాయి. ప్రతి మూడేళ్ళకు ఓమారు వివిధ ప్రాంతాలు అనావృష్టికి గురిఅయ్యాయి. దీనివలన వాతావరణం అనుకూలంగా వుండడం, లేక పోవడంబట్టి ధాన్యం పంట చాలా ఎగుడు దిగుడుగా వుంటున్నది.

ఇంతవరకు మానవుడు వాతావరణాన్ని తనకు అనుకూలంగా వుండేటట్టు చేసుకో లేకపోయాడు. అయితే, ఆ వాతావరణం ఎలా వున్నా ఒకేవిధంగా మంచి పంట పండించేందుకు అవసరమైన పనులు చేసుకోగలడు. నీటి పారుదల ఆ పర్యలలో ఒకటి.

సోవియెట్ వ్యవస్థ ఏర్పడిన కొత్త రోజులలోనే అనావృష్టి బాధను నీటి పారుదలతో పరిహరించేందుకు లెనిన్ ప్రతిపాదించాడు. కాని, ఆ సమయంలో ఆ సమస్యను పెద్ద ఎత్తున పరిష్కరించేందుకు వీలుకాలేదు. ఇప్పుడు సోవియెట్ యూనియన్ కేంద్ర ప్రణాళిక సంస్థ ఆధ్వర్యంలో నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధితో నీటి పారుదల వ్యవసాయం సోవియెట్‌లో వృద్ధి పొందింది. మొదటి రోజుల్లో భూమి మరమ్మతులకు కేటాయించిన సొమ్ములో అధిక భాగం పారిశ్రామిక పంటలను ఎక్కువ చేయడానికై ఖర్చు చేశారు. దేశానికి వాటి అవసరం చాలా ఎక్కువగా వుంటుంది. ముఖ్యంగా పత్తి పంట సోవియెట్ ఏర్పడిన యీ 50ఏళ్లలో

శ్రీ ఇవాన్ బొయ్‌కొవ్
(నోవోస్తీ ఆర్థిక పరిశీలకుడు)

ఎనిమిదింతలు పెరిగిందంటే దానికిచ్చిన ప్రాముఖ్యం అర్థమవుతుంది.

ఒక దశాబ్ది కాలంలో నీటిసాగుభూమి 17.20 మిలియన్ల ఎకరాలకు పెంచాలని 1966లో ప్రభుత్వ సంస్థలు నిర్ణయించాయి. భౌతిక, సాంకేతిక అవసరాలు సోవియెట్ యూనియన్‌కు లేవు.

దేశం మొత్తం మీద వచ్చిన ఆర్థికాభివృద్ధి భూములు బాగుపరచడానికి, వ్యవసాయానికి సాంకేతిక సౌకర్యాలు, ఎరువులు సస్యరక్షణ ఏర్పాట్లు. వరిసాగులో ఏవుణుం తయారీకై శిక్షణ సమకూర్చడానికి ప్రభుత్వం చాలా ధనం కేటాయిస్తున్నది.

మంచినీటి పారుదల ఏర్పాట్లు చేయబడ్డాయి అత్యధికం క్రింద ధాన్యాలు, పారిశ్రామిక పంటలు బాగా పండించబడ్డాయి మొత్తం మెరక భూములలో 20 శాతాలలో నీటిపారుదల ఏర్పాటులను ఏర్పరస్తున్నారు. భూమి బాగుచేతకు కావలసిన నిర్మాణాలకు అవి సాయపడతాయి ఈ కేంద్రాలు సంవత్సరానికి 2.7 మిలియన్ మనవు మీటర్ల సిమెంటు కాంక్రీటు వస్తువుల్ని తయారు చేస్తాయి.

మెరక భూముల సాగు

గత మూడేళ్ళలో వ్యవసాయపు పంటలు వేసిన నీటి పారుదల భూములు బాగా విస్తరించాయి. 1966లోనే తరిసాగు భూములనుంచి 3 మిలియన్ల టన్నుల ధాన్యం అంటే 1965లో కన్న 1.4 రెట్లు ఎక్కువ లభించింది. తరిభూములలో వరి రకం వ్యవసాయ పద్ధతులనుసరించి పండలు వస్తే మామూలు భూములలో కన్న 1.4 నుంచి రెండు రెట్లవరకు మంచి పంట పండుతుందని, పరిశీలనా క్షేత్రాల, ప్రభుత్వ క్షేత్రాల అనుభవం.

మొత్తం సోవియెట్ యూనియన్‌లో ఇప్పుడు నీటి పారుదల కింద సాగవుతున్న నేల 25 మిలియన్ల ఎకరాలుంది. ఈ భూములలో ధాన్యం, వాణిజ్యపంటలు ఒకే స్థాయిలో. మంచిగా పండుతున్నాయి. గత రెండేళ్ళలోను ఎకారులు, మరు భూములలో వాడు తడిపెట్టి 17 మిలియన్ల ఎకరాల మంచి బయళ్ళు తయారు చేయబడ్డాయి.

మెరక భూములలో తరి వ్యవసాయం ప్రారంభించడంతో వరి సాగు క్రింద వున్న భూములు బాగా విస్తరించాయి. 1963-67 మధ్య వరిసాగు భూమి విస్తీర్ణం రెట్టింపయింది. పంటకూడా 3,78,000 టన్నుల నుంచి 8 94 000 టన్నులకు పెరిగింది.

క్రాస్నొదార్ ప్రాంతంలో రాస్టోవ్, అస్త్రఖాన్, దక్షిణ యుక్రెయిన్, కజకిస్తాన్‌లలో వరిసాగు పెద్ద పెట్టున ప్రవేశపెట్టబడింది. హెక్టారుకు 55 నుంచి 60 సెంట్నర్‌ల వరకు ఎండుతూంది.

కిజల్-ఓర్డా ప్రాంతం కజకిస్తాన్ ధాన్యపు గాదెగా తయారవుతూంది. ఇక్కడ ఒక్కొక్కప్పుడు హెక్టారుకు 107 నుంచి 115 మెట్రిక్ సెంట్నర్‌ల వరకు రాలిక వుంటుంది పిడిదర్యా నదీ లోయలో నీటి పారుదల ఏర్పాట్లు చాలా విశేషంగా జరుగుతున్నాయి. కొత్త కొత్త భూముల్ని ఇక్కడ సాగులోకి తెస్తున్నారు ఓమ్ కెంట్ ప్రాంతంలో మధ్య ఆసియాలో కెల్లా పెద్ద రిజర్వాయరు తయారవుతుంది నదులలో నీటి ప్రవాహాన్ని క్రమ స్థితిలో వుంచుతూ, ఈ రిజర్వాయరు ఒక లక్ష హెక్టారులు కొత్త భూముల్ని వరిసంట క్రిందికి తెస్తుంది.

ఉత్తర క్రిమియా కాలవ క్రింద క్రిమియన్ ద్వీపం భూములకు అధికాధికంగా నీరు అందుతుంది. ఇప్పుడు కాఖోవ్‌స్కాయా కాలువ తవ్వడానికి పథకాలు తయారవుతున్నాయి. దీనిక్రింద క్రిమియాలో 2,40,000 హెక్టారులకు నీరు అందుతుంది. దానిక్రింద ప్రధానంగా కాయ ధాన్యాలు, ముఖ్యంగా గోధుమ పండించబడుతుంది. క్యూబాన్ ప్రాంతంలో 3 100 మిలియన్ల మనమీటర్ల నీటిని నిలవ చేసేందుకు క్రాస్నదార్ రిజర్వాయరును నిర్మిస్తున్నారు. దీనివలన మరో 1,55,000 హెక్టార్లలో వరిసంట పండిస్తారు. ఏటా మరో 5,50,000 టన్నుల ధాన్యం ఎండుతుంది.

పాతకాలపు నీటి పారుదల ఏర్పాట్లను బాగుచేయడం, కొత్తవాటిని అత్యధికంగా నిర్మించడం జరుగుతుంది. సోవియెట్‌కు కావలసిన ధాన్యం అంతా పండించడం, నీటి పారుదల సాగుద్వారా తిండి ధాన్యాలు పారిశ్రామిక పంటలు, ఏకరంగా మంచి పంట పండేటట్లు చూడడం వారి లక్ష్యత. త్వరలోనే ఈ కార్యక్రమం అమలు జరుగుతుంది.

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహావిప్లవం
51 వ వార్షికోత్సవం సందర్భంలో
శుభాకాంక్షలు



బొమ్మిడాల పూర్ణయ్య
రిడైయర్సు & లీఫ్ టుబాకో ఎక్స్‌పోర్టర్సు
గుంటూరు. (సౌత్ ఇండియా)
కేబుల్స్ : "WILLING" P. B. No. 100
ఫోన్స్ : ఆఫీసు : 375 & 945
రెసిడెన్సు : 427

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహా విప్లవం
51 వ వార్షికోత్సవాల సందర్భమున మా శుభాకాంక్షలు

కె. ఎస్. సుబ్బయ్య పిళ్ళై అండ్ కంపెనీ
(ప్రై) లిమిటెడ్
లీఫ్ టుబాకో వర్తకులు &
ఎగుమతిదారులు
26-1-87 నగరంపాలెం
గుంటూరు.
ఫోన్ నెం : ఆఫీసు : 1403, 697
రెసిడెన్సు : 243

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహావిప్లవం
51 వ వార్షికోత్సవం సందర్భమున

* మా శుభాకాంక్షలు *

కె. రామయ్య,
కె. రామకృష్ణమూర్తి కంపెనీ

లీఫ్ టుబాకో మర్చంట్సు ఇంపోర్టర్సు & ఎక్స్‌పోర్టర్సు

పి బి నెం 72 గుంటూరు (సౌత్ ఇండియా)

కోడ్సు : BENTLEY'S SECOND, తెలుగు & టెలిగ్రాము అడ్రసు "KARPURAM"

ఫోన్సు : ఆఫీసు : 158, ఫ్యాక్టరీ : 748, రెసిడెన్సు : 156, గెస్టుహౌస్ : 3

'సోవియెట్ భూమి'
సచిత్ర పక్షపత్రికకు చందా కట్టండి

(ఇంగ్లీషులోను; తెలుగు, తమిళం, మళయాళం, కన్నడం, మరి ఎనిమిది భారతీయ భాషలలో వెలువడుతున్నది.)

1968 నవంబరు ఒకటి నుంచి 1969 ఏప్రిల్ 30 వరకు

తగ్గింపు ధరలు

సోవియెట్ భూమి చందాదారులకు అందమైన వివిధ వర్ణసముచ్చయమైన 13 పేజీలు గల 1969 సంవత్సరపు కాలెండరు ఉచితంగా ఇవ్వబడుతుంది.

తగ్గింపు ధరలు

	ఇంగ్లీషు	తెలుగు, తమిళం కన్నడం, మళయాళం
ఒక సంవత్సరానికి	7-00	6-00
మూడు సంవత్సరాలకు	14-00	12-00

కొనసాగింపుకు: రేపర్‌తో వుంటే మరొక రూపాయి తగ్గింపు.

మా కార్యాలయం ఇచ్చిన అధికారపత్రం వున్న గుర్తించబడిన ఏజెంట్లద్వారా గాని

లేక

సోవియెట్ లాండ్ ఆఫీస్,
44 త్యాగరాయరోడ్; టి. నగర్, మద్రాసు-17 కు

నేరుగా మనియార్డరు పంపిగాని చందా కట్టండి

మాస్కోలోని ఒక పాఠశాలలో విద్యార్థులు తేనెపట్టును పెంచుతున్నారు

సోవియెట్‌లో విద్యార్థుల పరిస్థితి

శ్రీ వ్లాదిమిర్ రెవ్‌స్కీ
(మాస్కో మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ రెక్టార్, సోవియెట్ యూనియన్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు కరస్పాండింగ్ సభ్యుడు)

ఇటీవల వివిధ దేశాల నుంచి విద్యార్థుల ప్రదర్శనలు, సమ్మెల వార్తలు వినవస్తున్నాయి. ఈ మధ్యనే ఫ్రెంచి విద్యార్థులు విద్యావిధానాన్ని ప్రజాతంత్రయుతం చేయాలని కోరారు. పీ(గ్రీ)లకు పౌరహక్కులు కోరుతూ అనేక అమెరికా నగరాలలో విద్యార్థులు సమ్మెలు చేశారు. తమ భౌతిక భద్రతను మెరుగు చేయాలని కోరుతున్నారు యుగోస్లావియా విద్యార్థులు. మొన్ననే మెక్సికో విద్యార్థులు పోలీసులతో ఘర్షణ పడ్డారు.

ఇవన్నీ చదువుతూంటే నేను కూడా సోవియెట్ విద్యార్థుల వ్యవహారాలు, అదుర్దాలు గురించి ఆలోచించకుండా వుండలేక పోయాను. ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటూంటే సోవియెట్ విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. మిగిలిన దేశ ప్రజలందరితో పాటు సంపూర్ణ జీవితాన్ని అనుభవిస్తున్నారు.

మాస్కోలోని మైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఉదాహరణగా చెబుతాను. దేశంలో విశ్వవిద్యా సంస్థలు 800లో ఇది ఒకటి. ఇందులో 8000 మందికిపైగా చదువుతున్నారు. వారి జీవితమూ, విద్యాభ్యాసమూ గురించి చెబితే దేశంలో అందరికి చెప్పినట్లే. ఈ సంస్థ గని తవ్వకం పరిశ్రమకు ఇంజనీర్లను తయారు చేస్తుంది. అందుచేత దానిలో చేరడానికి వచ్చేవారిలో అధిక సంఖ్యాకులు గని కార్మికుల సంతానమే అయివుంటారు. వారు చిన్నప్పటి నుంచి గని ప్రదేశాలకు అతుక్కొని వుంటారు. గని విస్ఫోటాలు, గని కార్మికుల సంక్లిష్టమైన సమస్యలు చూస్తూంటారు. బాగా చదువుకొనే విద్యార్థులందరికి ప్రభుత్వమో, వారిని చదువుకు పంపిన పరిశ్రమో విద్యార్థి వేతనాలు విస్తాయి ఇతర నగరాల నుంచి వచ్చిన వారికి ఉచిత హాస్టళ్లు వసతి కలిగిస్తారు.

పాఠ్యాంశాలు 55–60 వుంటాయి, గని పరిశ్రమలలో అభ్యాసం కలిగించేందుకు సౌకర్యాలు కలిగిస్తారు. పగటున విద్యార్థులు రోజులో 7.5 గంటలు నుంచి 8.5 గంటలవరకు చదువుకోసం వ్యయపరుస్తారు. (ఉపన్యాసాలు, హోమ్‌వర్కులు కలుపుకొని) ఎంతో హెచ్చు అర్హత లున్నవీరర్లు వారికి బోధిస్తారు. పలహా ప్రదేశాలలో తోడ్పడతారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన గ్రంథాలయాలలో పుస్తకాలు, పెద్దవీ చిన్నవి అరు లక్షలున్నాయి. విద్యాబోధనలో ఫిలిములను, రేడియో, టెలివిజనను మేము వుపయోగపరుచుకొంటున్నాం. ఇవీ, వీటికి తోడు చాలా ఖచ్చితంగా అనుసరించే విద్యాక్రమమూ భావి ఇంజనీర్లకు సిద్ధాంత విషయాలలోనూ, అభ్యాస పరిజ్ఞానములోనూ మంచిస్థానాని కలిగిస్తున్నాయి.

చదువుకోవడమేగాక, విద్యార్థులు తరుణ వయస్సు, వుత్సాహమూ పాంపింగంగా వుపయోగకరములైన అనేక అనుకి దాయక క్రియాకలాపాలలో పాల్గొనేటట్టు చేస్తాయి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనచేస్తాయి. అందిరి గ్రాడ్యుయేట్లు పరిశ్రమలలో పరిగే శాస్త్రీయ పరిశోధనలలో పాల్గొంటారు. దానికై వారికి వేరే ప్రతిఫలం వారు చేసిన పని స్వభావం పరిమాణంబట్టి యిస్తారు. సైన్స్ క్లబ్బుల పనిలో చాలమంది సీనియర్ విద్యార్థులు, ఒకటవ, రెండవ సంవత్సరాల విద్యార్థులు పాల్గొంటారు. నివేదికలు తయారుచేస్తారు. సిద్ధాంత వ్యాసాలు వ్రాస్తారు.

మైనింగ్ విద్యార్థులు ప్రపంచ రాజకీయ ఘటనలలో శ్రద్ధ చూపిస్తారు. సామాజిక శాస్త్రాలను కూడా ఉత్సాహంతో పఠిస్తారు.

పరిశోధన కార్యక్రమాలు సాగిస్తున్న అనేక మంది విద్యార్థులు తాము వ్రాసిన గ్రంథాలకు రచయితల సర్టిఫికెట్లు సంపాదించారు. సోవియెట్ ఆర్థిక విజయాల ప్రదర్శనలో బహుమతులు తీసుకొన్నారు. మాస్కోలో జరిగిన పరిశోధనల ప్రదర్శనంలో ఈ ఏడాది 10 మంది విద్యార్థులకు బహుమతులు లభించాయి. పరిశోధనలు సాగిస్తున్న విద్యార్థులు తమ కాలంలో అధికభాగం దానికే వినియోగిస్తారు.

యువజనులలో ప్రగాఢమైన దేశ భక్తి, జన్మభూమిపట్ల ప్రేమ వున్నాయి. ఈనాటి విద్యార్థులు యుద్ధ బీభత్సాలను ఏరగరు. అయినా తమ పెద్దలు చేసిన త్యాగపేవలను భక్తితో గౌరవిస్తారు. మాతృదేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకై అనువు లిచ్చిన వారి పేర్లను స్మరిస్తారు.

వేసవి సెలవల కాలంలో చాల మంది విద్యార్థులు తమ విశ్రాంతివి, దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే పనులతో జత కలుపుకొంటారు. సైబీరియాలోనూ, దూర ప్రాచ్యంలోనూ విద్యాణాలు జరుగుతున్న ప్రదేశాలకు ప్రభుత్వ క్షేత్రాలకూ వెడతారు. లేదా మాస్కో చుట్టు ప్రక్కలనే సమిష్టి క్షేత్రాలలో పనిచేస్తారు. ఈ పనికి వారికి డబ్బు ముడుతుంది. కాని, వారా దూర ప్రదేశాలకు వెళ్లేది డబ్బుకోసం కాదు. ప్రజా పే వారి కర్తవ్య భావనతోనే వెడతారు. ఈ ఏడాది విద్యార్థులు ఈ విధంగా సంపాదించిన ధనంలో సగానికి పైగా వియత్నామ్‌కు ప్రజా సహాయనిధికిచ్చివేయడం కన్న దీనికి వేరే వుదాహరణ ఏమి కావాలి?

సోవియెట్ యూనియన్‌లో ప్రతి చోటా పనివారి అవసరం వుంది. అవసరం వస్తే విద్యార్థులు కార్మికులుగా, ట్రాక్టర్లు నడిపేవారుగా, తాపీ పనివారుగా పని చేస్తారు. ఆ పనిచేయడమే తమ బాధ్యతగా భావించడమే దానికి కారణం.

ఇన్‌స్టిట్యూట్‌కు, హాస్టళ్ళకూ కావలసిన మరమ్మతులలో హెచ్చుభాగం విద్యార్థులే చేస్తారు. ఈ ఏడాది ఒక కొత్త హాస్టలు భవనాల పునాదులే. భూగర్భంలో వార్తా తంత్రులు వేయడానికి కందకాలు తవ్వుతున్నారు. ఆ పనిచేయడం వలన చదువుకు, వసతికి అధిక సౌకర్యాలు కలిగిస్తున్నామని వారు ఎరుగుదురు.

బల్గేరియా, చెకొస్లొవాకియా, జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్కులలోని మైనింగ్ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో సోవియెట్ విద్యార్థులు మైత్రీ సంబంధాలను ఏర్పరచుకొన్నారు. విద్యార్థి ప్రతినిధులు పరస్పరం వెళ్ళివస్తూ బాగా సాగుతూంది. విద్యాబోధనకై సినిమాలూ వగైరా సాధనాలను పరస్పరం సంపుకొంటున్నారు. సెలవుల్లో

Warm Greetings
to the People and Trade Organisations
of Soviet Union on the

51st Anniversary of October Revolution

AGRIMMCOR PRIVATE LIMITED

Exporters, Importers & Manufacturers' Representatives

Head Office:

6, First Cross, Boag Road, Post Box 1407, Madras-17
Cables: **AGRIMMCOR** : : Tel: **444952**

Branch Offices:

Tobacco: Mangalagiri Road, Post Box 15, GUNTUR-1 (A.P.)
Cables: **AGRINDIMEX** : : Tel: **419**

Human Hair: Punyamurtulavari St., Powerpet, ELURU (A. P.)
Cables: **AGRIMMCOR**

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహావిప్లవం 51 వ వార్షికోత్సవాల సందర్భమున

మా శుభాకాంక్షలు

పోలిశెట్టి సోమసుందరం

(లీఫ్ టుబాకో మర్చంట్సు & ఎక్సుపోర్టర్సు)

గుంటూరు (సౌత్ ఇండియా)

టెలిగ్రామ్సు & కేబుల్సు SUNDARAM ఫోన్సు ఆఫీసు 252 & 1611, రెసిడెన్సు : 352

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహావిప్లవం 51 వ వార్షికోత్సవం సందర్భమున

మా అభినందనలు

సులేమాన్‌ఖాన్ & మహబూబ్‌ఖాన్

బ్యాంకర్సు, టుబాకో ప్యాకర్సు మరియు ఎగుమతిదారులు

గుంటూరు (దక్షిణ భారతదేశం)

ఫోన్సు :
టుబాకో ఫ్యాక్టరీ & ఆఫీసు : 953
టుబాకో గోడౌన్ : 368
జ్యూయలరీ షాప్ : 72
రెసిడెన్సు : 72 A

టెలిగ్రామ్సు & కేబుల్సు : GOLD

అక్టోబర్ సోవియెట్ సోషలిస్టు మహా విప్లవం
51 వ వార్షికోత్సవం సందర్భంలో
మా అభినందనలు

జనరల్ ట్రేడింగ్ కంపెనీ
మంగళగిరి రోడ్డు
గుంటూరు.

CABLE: GENTRADE
ఫోన్సు: 1041, 419 & 215

పరుచూరు ఆసుపత్రిలో మందుల కొరత

పంచాయతీ సర్పంచ్ విజ్ఞప్తి

పరుచూరు, నవంబరు 6— గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా పరుచూరు పంచాయతీ సర్పంచ్ శ్రీ తులసి వెంకటేశ్వర్లు నేడొక ప్రకటనచేస్తూ ఈ కింది విధంగా విజ్ఞప్తిచేశారు;

"మా గ్రామంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో గత ఆరు నెలలనుంచి మందులులేవు. కనీసం టింక్చర్ బడిన్ కాని, దూది కాని లేని దుస్థితిలో వున్నది. పశ్చిమ రోగులు మందులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. పరుచూరు పిర్కాకు కేంద్రం, సమితికి హెడ్ క్వార్టర్స్.

"విద్యా ఆసుపత్రికి సుమారు పది గ్రామాలనుంచి వస్తున్న రోగులు తమ సొంతడబ్బుపెట్టి మందులు కొని తెచ్చుకుంటె డాక్టరు వైద్యం చేస్తున్నారు.

"ప్రభుత్వంవారు వెంటనే పరుచూరు ఆసుపత్రికి మందులను సరఫరాచేసి ప్రజలకు వైద్యసదుపాయం కలిగించవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాను."

అప్పు పొందండి

500/— నుంచి 12000/— వరకు

వివాహ కార్యాలకు, పత్రికం, ఇల్లు, కారు, స్కూటర్ వగైరా కొనుగోలుకు వ్యక్తిగత హామీపై అప్పు పొందవచ్చు. 60 సులభ నెలసరి వాయిదాలపై తిరిగి చెల్లించవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు హిందీలో లేదా ఇంగ్లీషులో నేరే వ్రాయండి.

KUBER FINANCE (P) Ltd.,
(K-18) Seetla, AMRITSAR.

భీమవరం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన ఎలక్ట్రికల్ బల్బులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు మున్సిపల్ సెక్రటరీగారిచే గాని లేక వారి అధికారము పొందిన మరియొక రిచేగాని ది. 18—11—1968 వ తేదీ సోమవారం సాయంకాలం 4 గంటలవరకు భీమవరం పురపాలకసంఘ కార్యాలయమునందు తీసుకొనబడును. అదేరోజు సాయంకాలం 4-30 గంటలకు హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున సదరు టెండర్లు తెరవబడును. ప్రతి టెండరుతోపాటు డిపాజిట్టుగా ముందు రు. 400 లు మున్సిపల్ సెక్రటరీలో చెల్లించవలెను. టెండరు డాక్యుమెంట్లు, షెడ్యూలులు వగైరా ఆఫీసు పని చేయు వేళలో ది. 13—11—1968 వ తేదీ వరకు రు. 2 లు మున్సిపల్ సెక్రటరీలో చెల్లించి మున్సిపల్ ఇంజనీరువారి ఆఫీసునుంచి పొందవచ్చును.

1. 60 × 250 Volts స్ట్రయిట్ టైపు అర్థిసరి బల్బులు 2.000
2. 80 × " యం. వి. లాంపు 20
3. 125 " డిటో 20
4. 4'-0" ట్యూబు లైట్సు 72

భీమవరం. సం॥ శ్రీ వి.బి. రాములు,
1.11.1968. మున్సిపల్ సెక్రటరీ.

గ్రామాలలో సయితం బ్యాంకుల స్థాపన

తెనాలిలో ఆంధ్రబ్యాంకిచైర్మన్ శ్రీ గోపాలరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి నవంబరు 6— ఆంధ్ర బ్యాంకి చైర్మన్ శ్రీ కట్టూరి గోపాలరావు మొన్న ఇక్కడకు వచ్చిన సందర్భంగా, ఆయన గౌరవార్థం బ్యాంకి ఖాతాదార్లు, వ్యాపారస్తులు, మిల్లర్లు, ఇతర ప్రముఖులు తేనీటివిందు చేశారు.

ఈ సందర్భంగా మహిళా మండలి భవనంలో జరిగిన సభకు అడిషినల్ సబ్‌జడ్జి శ్రీ టి. పురుషోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు.

అతిథేయ సంఘం తరఫున శ్రీ కూరపాటి వెంకట్రావు స్వాగతం పలికారు. శ్రీయుతులు యు. వి. సుబ్రహ్మణ్యం, జె. ఎల్. ఎన్. స్వామి ముఖ్య అతిథికి పూలమాలలు సమర్పించారు.

అడ్వొకేట్ శ్రీ టి.ఏ. కాస్త శ్రీ గోపాలరావును పరిచయం చేశారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ గోపాలరావు జవాబు చెబుతూ ఆంధ్రదేశంలో బ్యాంకులలో డబ్బు వేసుకొనే అలవాటు రాలేదని, బ్యాంకింగును గ్రామాలకు తీసుకొని వెళ్ళవలెనని, బ్యాంకులు నష్టం లేకుండా ప్రజలకు ఉపయోగపడవలెనని అభిప్రాయించారు.

గ్రామాలలో తప్పకుండా బ్యాంకులను పెట్టి, వ్యవసాయదారులచేత చిన్న ఖాతాలయినా పెట్టించి, బ్యాంకింగ్‌ను అలవాటు చేయవలెనని, సామాన్య ప్రజానీకానికికూడా బ్యాంకులు ఉపయోగపడవలెనని, వ్యవసాయదారులకు, చిన్నచిన్న రైతులకు గోల్డ్‌లోన్స్ ఇవ్వవచ్చునని, డిపాజిట్లు, బ్యాంకింగ్ పద్ధతి ఆంధ్రలో బాగా పెరగవలెనని ఆయన ఉద్బోధించారు.

"గ్రామాలలో పెద్ద ఖర్చులేకుండా వారానికి ఒకరోజు పనిచేసే 'వన్ మాన్ బ్యాంకి'లను పెట్టి గ్రామస్థుల బ్యాంకింగ్ అవసరాలను తీర్చవచ్చునని, ఈవిధమైన బ్యాంకింగ్ ఈ దేశంలో చేస్తే కొన్ని వేల బ్యాంకులను పెట్టి జయప్రదం చేయవచ్చునని శ్రీ గోపాలరావు అంటూ, ఆంధ్రలో చేతనైనంత సేవ చేయవలెనని తమకు ఉన్నదని అన్నారు.

చేబ్రోలులో బాలలకు ఆటలు, వ్యాస రచనలో పోటీలు

చేబ్రోలు, నవంబరు 6— గుంటూరు జిల్లా చేబ్రోలు యూత్ వెనేట్ ఆధ్వర్యాన బాలల దినోత్సవ సందర్భంగా 11,12,13వ తేదీలలో యూత్ వెనేట్ ఆవరణంలో 16 యేండ్లలోపు బాల బాలికలకు ఆటల పోటీలు జరుగుతాయి. పాల్గొనదలచిన బాలబాలికలు తమ పేర్లను నవంబరు తేదీ లోపల "సెక్రెటరీ, యూత్ వెనేట్, చేబ్రోలు"కు తెలియవరచాలి.

వ్యాస రచన పోటీలు

చేబ్రోలు ఇస్కూల్ బ్రాంచి ఆధ్వర్యాన బాలల దినోత్సవం సందర్భంగా బాల బాలికలకు వ్యాసరచనల పోటీలను జరుపుతారు.

అంశం: "బాలల దినోత్సవం-దాని ప్రాముఖ్యత" వారు తమ వ్యాసాలను 11వ తేదీలోపుగా "సెక్రెటరీ, ఇస్కూల్, చేబ్రోలు"కు తెలియవరచాలని శ్రీ సూర్యదేవర వాసుదేవ తెలియజేశారు.

దేశంలో సాంఘిక విప్లవం సూచనలు

కనుపిస్తున్నట్టు తాడేపల్లిగూడెం సభలో కేంద్రమంత్రి అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, నవంబరు 6— కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎస్.మూర్తి ఇటీవల ఇక్కడ విప్పుతూతుల, చెడుకబడిన తరగతుల సభలో ఉపన్యసిస్తు "పేద వర్గాల అభివృద్ధికి ఎక్కువ కృషి జరుగకపోతే ధనవంతులను రక్షించలేము" అని అమెరికా మాజీ అధ్యక్షులు కెనెడీ అనిన మాటలు జ్ఞప్తిలో వుంచుకోదగినవని, ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి అయా జాతి, తరగతుల అభివృద్ధికి కృషి అత్యవసరమని అన్నారు.

దేశంలో సాంఘిక విప్లవం అత్యావశ్యకం అని, వచ్చే సూచనలు కన్పిస్తూనే వున్నాయని, అందుకు సిద్ధంగా వుండవలెనని ఆయన అభిభాషించారు.

సభకు శ్రీ ఈదుపల్లి అప్పలస్వామి అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ తాడేపల్లి మునలయ్య, నవుటూరి మునలయ్య, చెంగల్ రావి రెడ్డి, అల్లం మాణిక్యాలరావు, గంటి రామారావు ప్రభృతులు కూడా సభలో ప్రసంగించారు.

పత్రికలలో గోష్ఠి

శ్రీ బి. ఎస్. మూర్తి స్థానిక వాణిజ్య మండలి తరఫున ఆరోగ్య కమిటీ నిరోధక చట్టానికి సంబంధించిన విషయాలను గురించి సుమారు గంటసేపు చర్చించారు. శ్రీ మూర్తి పత్రికల విజ్ఞప్తులను సావధానంగా విని పత్రికల ఇబ్బందుల పరిష్కారానికి తప్పక ప్రయత్నించగలమని వాగ్దానం చేశారు.

కోయంబత్తూరు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు రెండు వేల మంది అకస్మాత్తుగా సమ్మెజరిపినట్టు వార్త.

విశాఖపట్నంలో శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య షష్టిపూర్తి సన్మాన సభలో ప్రొఫెసర్ రామకృష్ణారావు ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం. జిల్లాజడ్జి శ్రీ కె. వెంకటేశ్వరరావు, ప్రముఖవాణిజ్యవేత్త శ్రీ కె. ఎస్. దత్తుగార్లను చిత్రంలో చూడవచ్చు

పశ్చిమ గోదావరి భారతీయ జనసంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏలూరు, నవంబరు 6— పశ్చిమ గోదావరి జిల్లా జనసంఘం సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ జరిగినది. శ్రీ వల్లూరి శేషాచలంగారిని జిల్లా సంఘం అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీ ఉద్దరాజు బంగార్రాజు, శ్రీ బి.ఎ.వి. మహాలక్ష్మీపు ఉపాధ్యక్షులు. శ్రీ కె.ఎల్. నరసింహారావు-కార్యదర్శి, శ్రీ తల్లప్రగడ రామమూర్తిశర్మ, శ్రీ ఎ. నరసింహాచార్య, సహాయ కార్యదర్శులు, శ్రీ కలపర్తి పట్టాభి సీతారామయ్య-కోశాధికారి.

డివిజనల్ అర్గనైజరు శ్రీ కొచురగిరి కృష్ణమోహనరావు ఎన్నికను నిర్వహించారు.



కాస్పియన్ సముద్రంలోనికి 160 కిలోమీటర్ల దూరం విస్తరించిన నెఫ్త్యాని కాస్మ్ని పెట్రోలు గనులలో బాకూ పట్టణానికి సమీప ప్రాంత దృశ్యం

ఇండియాకు రష్యా చేస్తున్న సహాయం

(3 వ పేజీ తరువాయి)

ఎరకూ అనేకానేకరకాల నూనె ఉత్పత్తులను ఇవి తయారుచేస్తున్నాయి. విదేశీయ కంపెనీలు విక్రయించిన వాటిలాగ కాకుండా స్థానిక క్రూడాయిలును వుపయోగించగలుగునట్లుగా బరోని, కోయాలీ నూనె శుద్ధి కర్మాగారాలు నిర్మించబడినాయి, వాటి విశిష్టత అదే.

విద్యుత్కేంద్రాలు-బొగ్గు

విద్యుత్శక్తి వుత్పత్తిని ఎక్కువ చేయడానికై సోవియట్ యూనియన్ విశేషంగా సహాయం చేస్తూంది. సోవియట్—భారత సహకారంతో నిర్మించబడుతున్న యితర ప్రాజెక్టులకు అనుబంధించిన వాటితోసహా, 3.2 మిలియన్ల కిలోవాట్ల మొత్తం వుత్పత్తి శక్తిగల, 15 విద్యుత్కర్మాగారాలు సోవియట్ సహాయంతో నిర్మించబడుతున్నాయి. వీనిలో రమారమి 1.2 మిలియన్ల కిలోవాట వుత్పత్తి శక్తిగల కర్మాగారాలు యివ్వటికే పని ప్రారంభించేస్తున్నాయి.

ఏడాదికి 2.7 మిలియన్ల టన్నుల బొగ్గును వుత్పత్తి చేయగల రెండు గనులనూ, ఒక క్వారీని, ఏటా మూడు మిలియన్ల టన్నుల బొగ్గును శుద్ధి చేయగల బొగ్గు శుద్ధి కర్మాగారాన్ని, ఒక కేంద్రీయ ఎలక్ట్రికల్—మెకానికల్ వర్క్‌షాప్‌నూ నిర్మించడంలో సహాయ చేస్తూంది. ఏటా: ఒక మిలియన్ టన్నులు వుత్పత్తి చేయగలమని క్వార్క్వారీ 1966 డిసెంబరులో పని ప్రారంభించింది.

ఔషధ పరిశ్రమకు సాయం

ఔషధాల వుత్పత్తికై మూడు పరిశ్రమలను నిర్మించడానికి సోవియట్ యూనియన్ సాంకేతిక సహాయం యిస్తున్నది:

హృషికేశ్‌లోని అంటిబయొటిక్ కర్మాగారం ఎటా పెన్సిలిన్, స్ట్రెప్టో మైసిన్, టెట్రాసైక్లైన్ మొదలైన అంటిబయొటిక్ మందులను (రమారమి 1000 మిలియన్ల అంప్యూల్సు, కాప్స్యూలు, మాత్రలు) 300 టన్నుల మేరకు ఉత్పత్తి చేస్తుంది. హైదరాబాద్‌లోని సింథిటిక్ మందుల కర్మాగారం ఏడాదికి 850 టన్నుల ఔషధాలను అనాల్జిన్, ఫెనాసిటిన్, షేడు మందులు, బి.1 బి.2 విటమిన్లు మొదలయిన వానిని వుత్పత్తి చేస్తుంది, ఇవి భారత ప్రజలకు మందులూ, ఔషధాలూ విశేషంగా లభ్యం కావడానికి తోడ్పడతాయి.

వ్యవసాయం

భారత దేశం వ్యవసాయాన్ని వృద్ధి చేసుకొనేందుకు కూడా సోవియెట్ యూనియన్ సాయం చేస్తుంది, 1956లో సూరర్ ఫర్ అనే చోట ఇంచుమించు 30 వేల ఎకరాలలో యంత్రాలు ప్రయోగించి పని చేసే ప్రభుత్వ క్షేత్రం నెలకొల్పబడింది, దానికి కావలసిన యంత్రాలను, పరికరాలను సోవియెట్ యూనియన్ పంపింది. సూరర్‌ఫర్ మాదిరిగానే జెత్సర్‌లో నెలకొల్పిన మరో క్షేత్రానికి కూడా సోవియెట్ యంత్రాలను, పరికరాలను పంపుతుంది.

ఒక్కొక్కటి 8 నుంచి 10 వేల ఎకరాలవరకువుండే మరొక అయిదు ప్రభుత్వ వితనక్షేత్రాలకు కూడా వ్యవసాయయంత్రాలను ఉచితంగా ఇవ్వడానికై 1966 నవంబరు 23న ఒక ఒప్పందం జరిగింది.

వర్సేరు భారతీయ విశ్వవిద్యాలయాలలో సోవియెట్ సహాయంతో నెలకొల్పే అనేక విభాగాలలో విమాన నిర్మాణం, లోహశాస్త్రం, ఆటోమేషన్, కంప్యూటర్ టెక్నిక్, జియోఫిజిక్సు మొదలయిన ఎంతో పురోగమించిన, సంక్లిష్ట శాస్త్ర విభాగాలలో ఇంజనీర్లకు శిక్షణ ఇస్తాడు. స్వతంత్ర భారత ఆర్థిక వ్యవస్థను సృష్టించడంకోసం రెండు దేశాల ప్రజల పరస్పర స్నేహాన్ని దృఢపరచడంకోసం తీసుకొన్న ఈ చర్యలలోనే సోవియెట్—భారత దేశాల ఆర్థిక, సాంకేతిక సహకారం ప్రాముఖ్యతవుంది. అక్టోబరు సోషలిస్టు మహా విప్లవం ప్రకటనలో చెప్పిన మాటల స్నేహసూత్రం దీనిలో ఇమిడివుంది.

పల్లెలు:బస్తీలు

రేనాలి: సమితి ప్రాంతంలోని పాతరెడ్డిపాలెం హరిజన చేరీలో హరిజన దినోత్సవం జరిగినది, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ పి. ఆర్. దాబాజీ ప్రారంభోత్సవం చేశారు. వర్ణాంతర అటలు, క్రీడలు జరిగాయి. హరిజన విద్యార్థులకు పలకలను పంచారు. సమితి అధ్యక్షులు శ్రీ మన్నే సత్యనారాయణ పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను పంచారు. విద్యారణ శాఖాధికారి శ్రీ బి. సుందరరావు, సమితి వేనేజరు శ్రీ వి. హరినారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

నిజామాబాద్: బోధన్, దాన్యవాడ తాలూకాలలోని గీత పారిశ్రామికుల సభ ఇటీవల జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ ఎస్. సాయాగౌడు, ఉపాధ్యక్షులు: శ్రీ సాయాగౌడు, కార్యదర్శులు: శ్రీ కె. వెంకటరత్నం, శ్రీ నారాగౌడు, సభ్యులు: శ్రీయుతులు లక్ష్మీగౌడు, రాజగౌడు, గంగాగౌడు, వెంకాగౌడు, పోతాగౌడు, శంకరగౌడు, బాలాగౌడు, వెంకాగౌడు, రాజాగౌడు.

నాగులపంచ: గోసంవర్ధన వారోత్సవాలను ఇక్కడ జరిపారు. సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ సామినేని ఉపేంద్రయ్య అధ్యక్షత వహించారు. జిల్లా జన సంబంధ శాఖాధికారి శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యం పశు పోషణాభివృద్ధి గురించి ప్రసంగించారు, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీ ఎస్.పి. దేశముఖ్ ఉత్తమ పశుప్రదర్శనకు బహుమతి ప్రదానం కావించారు. జిల్లా జనసంబంధ శాఖ సహాయాధికారి శ్రీ కె. హెన్రీ వందన సమర్పణంచేశారు.

మండవల్లి: ఇటీవల అజాద్ హింద్ ప్రావిజనల్ గవర్నమెంటు దే సందర్భంగా ఇక్కడి నేతాజీ విగ్రహానికి పలువురు పూలమాలలువేశారు. సర్పంచ్ శ్రీ యార్లగడ్డ సూర్యనారాయణ, పతాకావిష్కరణ చేశారు. స్థానిగ అఫీషియల్ క్లబ్బు ఆవరణంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ జి. సీతారామశాస్త్రి అధ్యక్షత వహించారు. జన సంబంధ శాఖ సహాయాధికారి శ్రీ ఎం. రామారావు ప్రసంగించారు.

మూసలూరు: నిజామాబాదు తాలూకా మూసలూరు కోవరేటివ్ రూరల్‌బ్యాంకి ఎన్నికలు ఇటీవల కోవరేటివ్ సబ్-రిజిస్ట్రారు శ్రీ కె. రాజేశ్వరగుప్త ఆధ్వర్యాన జరిగాయి. ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ నరసింగరావు సుంకర్జి, ఉపాధ్యక్షులు: శ్రీ గంగాధరరావు కోశాధికారి: శ్రీ మోతపోతన్న, డైరెక్టర్లు: శ్రీయుతులు కాజ దశరథరామయ్య, బి. నరసింగరావు, జి. గంగారాం ఎమ్. పోతన్న, కె. రాజేశ్వరరావు.

జానకంపేట: నిజామాబాద్ కోవరేటివ్ చక్కెర ఫ్యాక్టరీ జానకంపేటలో ఆదివారంనాడు జరిగిన సమావేశంలో శక్కర్‌నగర్‌లోని గంగపుత్ర సంఘం ఉపసంఘాన్ని స్థాపించడానికి నిశ్చయించి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ వి. రాజమౌళి, ఉపాధ్యక్షులు: శ్రీ జి. బాలయ్య, కార్యదర్శి: శ్రీ ఎస్. కొండయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ కె. నరసయ్య, అర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ పి. మల్లయ్య, కోశాధికారి: శ్రీ ఎం. బాలనరయ్య.

కొత్తగూడెం: ఇటీవల ఇక్కడి జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూల్ విద్యార్థి సంఘానికి పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్. సోమరాజు ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ శాంతిరాజు, ఇతర కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. సత్యనారాయణ అతిథులకు స్వాగతం పలికారు. జిల్లా జనసంబంధశాఖ సహాయాధికారి శ్రీ హరిగోపాలకృష్ణమూర్తి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు.

తరిగొప్పుల: కృష్ణాజిల్లా గన్నవరంలో ఇటీవల సమితి జనసంబంధశాఖ వారి ఆధ్వర్యాన ఆజాద్‌హింద్ ప్రభుత్వ రజతోత్సవం జరిగినది. పంచాయతీ సర్పంచ్ శ్రీ దాసరి వెంకటేశ్వరరావు జండా ప్రతిష్ఠాపన చేశారు. సభలో భూమి తనఖా బ్యాంకి కార్యదర్శి శ్రీ రామాంజయ్య మాట్లాడారు. అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ శ్రీ కనుకుర్తి రామచంద్రరావు వందన సమర్పణం చేశారు.

ఆకాశవాణి

శుక్రవారం నవంబర్ 8

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాంపులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గము, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, ఫిల్మ్ సంగీతం, 1.00 తరుణీమండలి, 1.30 ఆంగ్లములో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు 2.01 చిత్రతరంగిణి సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లములో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటసీమలు, 7.45 ప్రసంగం, 8.00 యువసాహితి 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీ మార్గం, 7.40 సుప్రభాతం, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణీమండలి, 1.30, ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7.00 తెలుగులోవార్తలు 7.15 విజ్ఞాన వీచిక 7.30 చిత్రసీమ, 8.00 యువసాహితి, 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 కార్యక్రమ వివరణ, వాద్య సంగీత్, 2.10 ఉర్దూలో వార్తలు, సా॥ 8.30 సుగం సంగీత్, 9.00 చిత్రపథ్‌నే, 9.15 ఉర్దూలో వార్తలు 9.30 ఉర్దూలో కార్యక్రమం' 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 7.30 గాంధీ అంజలి, 7.55 విరామ సంగీతం, 8.00 రాగం, తానం, పల్లవి, 8.45 చిత్రగానం, 9.45 వాద్యసంగీతం: వయొలిన్, 10.30 మురగీతం, 10.56 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.00 స్త్రీలకు(తమిళం), 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, 2.30 సంగీత పాఠం, 6.00 పిరాయసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, 6.45 నెచుర్ ఓడుప్పం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 ప్రసంగం, 8.45 సగర్ పంచం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 11.00 జనగణమన, ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అంబిగీతం, 8.00 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాస్ ఎ వరకు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి, 7.30 చిత్రగానెల, 8.00 అంబిలి, 9.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

లారీ డ్రైవరుకు రెండేండ్లు జైలు

నందిగామలో తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, నవంబరు 6— ఇక్కడికి 11 మైళ్ళ దూరంగల ఎరిపాలో గత డిసెంబరు నెల 31 వ తేదీన షేక్ మీరా అనే లారీ డ్రయివరు విద్యార్థిపైగా లారీని రోలుగా కండెక్టర్ల పోలీసువారు తెలుపెట్టారు.

ఇటీవల స్థానిక అడిషియల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ మాజిస్ట్రేటు శ్రీ డి. పట్లికొండరావు తీర్పు చెబుతూ మీరాకు రెండేండ్లు కఠిన జైలు శిక్ష, 25 రూపాయలు జరిమానా విధించారు.

ఘంటాపురం పరపతి సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక

నందిగామ, నవంబరు 6— ఇక్కడకు 10 మైళ్ళ దూరంగల రాఘవాపురం పరపతి సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ గోపు వెంకటపరపయ్య అధ్యక్షత జరిగినది. ఈ కింది నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ అవుల పున్నయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ గోపు వెంకటరామారావు కోశాధికారి: శ్రీ కొట్ట ముత్తయ్య, సభ్యులు: శ్రీయుతులు గోపు పట్టాభి నారాయణ, చిలకం వెంకటేశ్వర్లు, కోట భాస్కరం, కొమ్మవరపు శ్రీనివాసరావు.

వ్యాధి నివారణకంటె, నిరోధకత్వము మంచిది. ఈ విషయం మశూచి విషయంలో మరింత అన్వయిస్తుంది. ఎందుకంటే భయంకరమైన ఈ అంటువ్యాధి మూలంగా వచ్చే ఇబ్బందులు, వికృత ఫలితాలు పూర్తిగా బాగుచేయటం కష్టము. సులభమయిన సురక్షితమైన నొప్పిలేని పద్ధతిలో టీకాలు వుండగా ఇక్కట్లకు లోనుగావటమెందుకు?

మశూచి నిర్మూలనకు టీకాలు వేయించుకోండి

Jvp 68/378

టెండరు నోటీసు

పాల సరఫరాకు టెండరు:

ఈ దిగువ మార్గాలలో పాలు సరఫరా చేయుటకు మిల్క్ సప్లయ్ స్కీము, అసిస్టెంట్ మిల్క్ కమీషనర్ వారిచే సీలువేయబడిన దరఖాస్తులు కోరబడుచున్నవి.

రూట్ నంబరు	రూట్ పేరు	చెల్లింపదగు రమారమి మైలేజి
1. ఉదయం	వీరంకిలాకు—విజయవాడ తిరిగి వెనుకకు	52 మైళ్ళు
సాయంత్రం	-Do-	
2. ఉదయం	పామర్రు—ఘంటసాల—నడకుదురు—తిరిగి వెనుకకు	54 మైళ్ళు
సాయంత్రం	-Do-	
3. ఉదయం	గుడివల్లేరు—ఎలమర్రు తిరిగి వెనుకకు	44 మైళ్ళు
సాయంత్రం	-Do-	
4. ఉదయం	వీరంకిలాకు—కృష్ణాపురం తిరిగి వెనుకకు	40 మైళ్ళు
సాయంత్రం	-Do-	
5. ఉదయం	వీరంకిలాకు-ఇల్లూరు-మేడూరు-తోట్లవల్లూరు-వీరంకిలాకు	40 మైళ్ళు
సాయంత్రం	-Do-	
6. ఉదయం		64 మైళ్ళు
మొదటి ట్రిప్పు:	పామర్రు—పెరిసేపల్లి—విమ్మలూరు—ఎలకొర్రు—విడుమోలు లాకు—చినముత్తేవి—పామర్రు	
రెండవ ట్రిప్పు	పామర్రు—మల్లవోలు—గూడూరు—పామర్రు	
సాయంత్రం	పామర్రు—పెరిసేపల్లి—విమ్మలూరు—కొరిమెర్ల—గూడూరు - విడుమోలు లాకు - చినముత్తేవి—పామర్రు	

టెండర్లు నవంబరు 16వ తేదీ సాయంత్రం అయిదు గంటల వరకు అసిస్టెంట్ మిల్క్ కమిషనర్ వారి కార్యాలయంలో స్వీకరించబడతాయి. వాటిని నవంబరు 18వ తేదీ సాయంత్రం 3 గంటలకు తెరుస్తారు.

టెండరు పారాలను నిబంధనావళితో సహా సెట్టుకు అయిదు రూపాయల పదిపైసలు చెల్లించి నవంబరు 11వ తేదీ నుంచి నవంబరు 15వ తేదీ వరకు ఆఫీసు పని చేసే సమయంలో అసిస్టెంట్ మిల్క్ కమిషనర్ మిల్క్ సప్లయి స్కీము విజయవాడ వారి కార్యాలయం నుంచి పొందవచ్చును.

టెండరు పారాలను ఇచ్చి పుచ్చుకొనడం తగదు. "రెవిన్యూ డిపాజిట్స్" ఖాతా క్రింద టెండరుదారు వెయ్యిరూపాయలను ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్ క్రింద రెమిట్ చేయవలయును.

టెండర్లలో ఎన్నిటినైనను టెండరు దొరుకు కారణాలు చెప్పకుండానే విరాకరించే హక్కును అసిస్టెంట్ మిల్క్ కమిషనర్ ఉంచుకున్నారు.

(సం) అసిస్టెంట్ మిల్క్ కమీషనర్.

ఏ. ఐ. సి. సి. సభ్యుల గైరుహాజరు

కున్నానగర్, నవంబరు 5— మద్య నిషేధం సమస్య నివయంపై పెద్దఎత్తున ప్రచారం జరిగినప్పటికి, నేడిక్కడ ప్రారంభమైన ఏ. ఐ. సి. సి. సభకు 797 మంది సభ్యులలోను 309 మంది మాత్రం నేడు సమావేశానికి హాజరయారు.

కేరళ, బొంబాయిల నుంచి ఎక్కువ మంది హాజరయ్యారు. కేరళ నుంచి 25 మందికి 23 మంది సభ్యులు, బొంబాయినుంచి ఏడిమందికి తొమ్మిది మంది హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్ అసలు సభకు మరచిపోయినట్టు ఉంది. ఆ రాష్ట్రం నుంచి 115 మంది ప్రతినిధులకు నలుగురు మాత్రం హాజరయ్యారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ వి. బి. గుప్తా మినహా నీనియరీ నాయకులు ఎవ్వరూ హాజరుకాలేదు.

ఢిల్లీ నుంచి ఏడుగురికిగాను ఒక్కడు రాగా, పుదుచ్చేరి నుంచి అసలు ఎవ్వరూ హాజరుకాలేదు.

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: ఆంధ్ర 26 (51). అస్సాం. 6 (22). బీహార్ 27 (74). గుజరాత్ 10 (29). హిమాచల్ ప్రదేశ్ 4 (7) జమ్మూ. కాశ్మీర్ 4 (9). మధ్యప్రదేశ్ 17 (4) మహారాష్ట్ర 39(55) మైసూరు 20 (28) పంజాబ్ 5 (20). రాజస్థాన్ 7 (32) మద్రాసు 2. (49). త్రిపుర 1 (7). ఒరిస్సా 3 (24). పశ్చిమబెంగాల్ 10 (57) గోవా 6 (6). మణిపూర్ 5 (6). చండీఘర్ 1 (2).

చివరకు నామినేటెడ్ సభ్యులు. కో ఆప్ట్ చేసుకొనబడిన సభ్యులు కూడా సమావేశం పట్ల అంత ఆసక్తి చూపించలేదు. 98 మందికి 35 మంది మాత్రం హాజరయ్యారు. పార్లమెంటుకు పంపించిన పదిహేను మందికి ఎనిమిది మంది మాత్రం హాజరయ్యారు.

జోర్డాన్‌లో భద్రతా చర్యలు

ప్రదర్శనల నిషేధం: 18 గంటల కర్ఫ్యూ అమలు

బీరూట్ నవంబరు 5— విన్న అమ్మాన్ వీధులలో పోరాటం జరగడంతో జోర్డాన్ రాజు హుసేన్ గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు విన్న విస్తృతంగా జరిగిన వీధి పోరాటంలో ప హోడుమంది చనిపోయి ఉంటారని 40 మంది గాయపడి ఉంటారని తెలుస్తున్నది

హోం మంత్రిత్వశాఖ ప్రదర్శనల నన్నిటిని నిషేధించింది ఎడ్డెనిమిది గంటల పాటు కర్ఫ్యూ విధించింది. సాయంత్రం పాలుగు గంటల నుంచి ఉదయం పది గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుంది

విన్న జరిగిన దౌరన్య చర్యలకు కారకులైన గెరిలా నాయకులను అరెస్టు చేసినట్టు ప్రకటించారు

జోర్డాన్‌కు పొడుగునవున్న అరబ్ దేశాల రాజధానులకు మధ్య టెలిఫోను సంబంధాలను త్రెంచివేశారు.

సోమవారం మధ్యాహ్నం ఒ జోర్డాన్ రాజధానితో అమ్మాన్ రేడియో ద్వారా ప్రసారమయ్యే అధికార ప్రకటనలు మినహా ప్రత్యక్ష సంబంధాలు లేవు

అమ్మాన్ వీధులు జోర్డాన్ సైనిక జాంకులు పాయుధ కాల్పుగస్త తిరుగుతున్నా యని డెమాస్కస్ వచ్చి నవారి ద్వారా తెలుస్తున్నది చీకటి పడే సమయానికి వీధి పోరాటం ఆగిపోయినట్టు వారు తెలియజేశారు

బలవంతంగా హవానాకు అమెరికా విమానం మళ్ళింపు

మియామీ నవంబర్ 5— నల్లజాతి స్వాతంత్ర్య యోధుడి"నని చెప్పుకొనే ఒక వ్యక్తి 80 మంది ప్రయాణీకులతో వెడుతున్న ఒక అమెరికన్ ప్యాసెంజర్ జెట్ విమానాన్ని అటకాయించి పైలట్‌ను భయపెట్టి బలవంతంగా హవానాకు మళ్ళీ ఎక్కించిన ఉదంతం తెలియవచ్చింది

ఈ సంవత్సరం బలవంతంగా క్యూబన్ రాజధానికి మళ్ళించిన విమానాలలో ఇది పన్నెండవది

న్యూ ఆర్లియన్స్ నుంచి మియామీకి బయలుదేరిన తర్వాత కొంచెం విమిషాలలోనే ఒక వ్యక్తి తనను గమన మార్గాన్ని మార్చవలసిందిగా బలవంతం చేసినట్టు "బోయింగ్ 727" జెట్ విమానం పైలట్ తమ కంపెనీ యజమానులకు రేడియో ద్వారా వర్తమానం పంపాడు.

అటకాయించిన విమానం భారత కాలమానం ప్రకారం పన్న రాత్రి 9-30 గంటలకు హవానాలో దిగినట్టు తెలియ వచ్చింది.

పారిస్‌చర్చల వాయిదా

సైగాన్ ప్రతినిధులు హాజరు కానందున

పారిస్, నవంబరు 5— ఉత్తర వియత్నాంపై బాంబుల దాడి విరమించిన తరువాత వేడు ఇక్కడ జరగవలసిన చర్చలు. సైగాన్ ప్రభుత్వం ప్రతినిధివర్గం హాజరు కానందున వాయిదా పడింది

విస్తృత సమావేశం జరిగే తేదీని ప్రకటించలేదు.

ఏడేళ్ళలో మొత్తం దేశంలో మద్యనిషేధం అమలు

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సవరణతో ఎ. ఐ. సి. సి.చే తీర్మానం ఆమోదం

ముఖ్యమంత్రులతో సంప్రతించిన అనంతరం నిర్దిష్ట కార్యక్రమం

కున్నానగర్, నవంబరు 5—

వచ్చే సంవత్సరం అక్టోబర్ రెండవతేదీ నుంచి ఏడు సంవత్సరాలలో మొత్తం దేశంలో మద్యనిషేధం అమలు జరపాలని సవరించిన తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అత్యధిక మెజారిటీతో నేడు ఆమోదించింది.

సవరించిన తీర్మానానికి ముగ్గురు మాత్రమే ప్రతికూలం.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తరపున శ్రీ వి. సుబ్రహ్మణ్యం మద్యనిషేధం తీర్మానానికి సవరణ ప్రతిపాదించారు.

ఏడు సంవత్సరాలలో మొత్తం దేశంలో మద్యనిషేధం అమలుకు అన్ని ప్రభుత్వాలు ముఖ్యంగా కాంగ్రెసు ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన అన్నారు.

మద్యనిషేధం సమస్యను ఆరోగ్య దృష్ట్యా కాకుండా ఆచరణ దృష్ట్యా పరిశీలించాలని ఆయన కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు.

దేశంలో మద్యనిషేధం అమలుకు అనుకూల ప్రతికూల అభిప్రాయాలని పృష్టించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా డాక్టర్ సుశీలా నయ్యార్ ఇందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

ప్రజాభిప్రాయం దృష్ట్యా మద్యనిషేధం అమలుజరపడం మంచిదని ఆయన అన్నారు.

ఇట్టి సమస్యపై అభిప్రాయభేదాలుండడం సులభమని అన్నారు. మద్యనిషేధం అందరూ ఆమోదించినదని రాష్ట్రాలంలో కూడా పొందుపరచారని, చిక్కులున్నాయనే దృష్ట్యా ఈ విధానాన్ని విడనాడడం సముచితం కాదని ఆయన అన్నారు.

తగిన వ్యవధి లభించిన ఎడంలో ప్రజల తోడ్పాటుతో మద్యనిషేధాన్ని చిత్తశుద్ధితో అమలుపరచవచ్చునని ఆయన అన్నారు.

సవరణలో దశలవారిగా మద్యనిషేధం అమలు జరపాలని వున్నదని అయితే త్వరితగతిని అమలుజరపడానికి ఇది అవరోధం కారాదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఒక ప్రత్యేక ప్రాంతం, పంచాయితీ లేదా జిల్లా నూటికి 80 వంతుల మందిని మద్యనిషేధానికి అనుకూలంగా సమీకరించిన పక్షంలో అట్టి ప్రాంతాలలో అమలు జరపవచ్చునని ఆయన అన్నారు.

గాంధీజీ బోధనలను గురించి ప్రస్తావించడం మంచిదేనని అయితే సూతన తరం ముందుకు వస్తున్నదనే విషయం విస్మరించరాదని. వారిలో లొగిడితరానికి అవేళాలు ఈ సమస్యపై రావడం కష్టమని అన్నారు. కొత్తతరం వారికి నచ్చచెప్పి వారిని అనుకూలంగా చేసుకోవలసి వున్నదని అన్నారు.

మద్యనిషేధం సమస్యపై అనుకూలురు, వ్యతిరేకులు కూడా ఆచరణసాధ్యమైన దృక్పథం అనుసరించాలని శ్రీ సుబ్రహ్మణ్యం కోరారు.

దేశంలో మద్యనిషేధం అమలుకువున్న ఎరిమితులు ఏమిటి అనే విషయం వారు ఎరిశీలించాలని ఆయన సూచించారు, అందుచేత ఎరిమితులదృష్ట్యా నిర్ణయాన్ని గైకొనాలని ఆయన అన్నారు.

మొత్తం మద్యనిషేధం అమలు జరిపే దశను చేయకొనగలమని తను భావించడం లేదని మద్యాన్ని ఉపయోగించని స్థితి రాదని ఆయన అన్నారు.

మద్యనిషేధం అమలు విషయంలో కొన్ని వర్గాలకు మినహాయింపులు అవసరమని, సైనిక దళాలు వంటి వాటిని మినహాయించాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. గాంధీజీ సైనిక దళాలకు వ్యతిరేకం అయితే మనకు ఇప్పుడు సైనిక దళాలున్నాయి. అందుచేత వాటిని మినహాయించవలసి వుంటుంది అని అన్నారు.

విదేశ యాత్రికుల విషయంలో కూడా మినహాయింపు అవసరమని ఆయన అన్నారు, మనదేశాన్ని సందర్శించడానికి వచ్చే యాత్రికులకు నైతిక ప్రమాణాలను సూచించడం అసమంజసమని అన్నారు.

ఇంకా పెక్కు వర్గాలకు మినహాయింపులు యివ్వవలసివు టుందని అందుచేత పూర్తి మద్యనిషేధం అసాధ్యమనిఅన్నారు.

చట్టం ద్వారా నైతిక విలువలను అమలు జరపలేమని, ఈ సూత్రం ముఖ్యంగా మద్యనిషేధానికి వర్తిస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

నైతిక విలువలను అమలు జరపడానికి ప్రజాభిప్రాయం వుండాలని అన్నారు.

ముఖ్యమంత్రులు మద్యనిషేధం అమలు జరపలేదు. మద్యనిషేధంవాదులు నిందించే ముందు ఈ విషయం దృష్టిలో వుంచుకోవాలని ఆయన అన్నారు.

"ఎవరినైనా నిందించవలసివుంటే" ఆ నింద ఈసంస్థ(కాంగ్రెసు) పైవుండాలి. మద్యనిషేధానికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడంలో కాంగ్రెసు కృషి చేయలేదు అని అన్నారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చర్చ

మద్యనిషేధం అమలుకు గడువును నిర్ణయించడానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో పెక్కుమంది సభ్యులు విన్న ప్రాతికూల్యం వ్యక్తపరచారు.

అయితే ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ పట్టుపట్టడంతో రాజీప్రతిపాదనను వర్కింగ్ కమిటీ ఆమోదించింది. అట్టి గడువును నిర్ణయించకపోయిన పక్షంలో తాను రిక్విజిషన్ తీర్మానానికి అనుకూలంగా ఓటుచేయగలనని శ్రీ దేశాయ్ అన్నారు.

రాజీ ప్రతిపాదనకు శ్రీ సుబ్రహ్మణ్యం కొరవ తీసుకున్నారు. పదేళ్ళగడువు వుండాలనే శ్రీ సుబ్రహ్మణ్యం సూచనను శ్రీ దేశాయ్ తోసివున్నారు.

అప్పుడు శ్రీ సి. బి. గుప్త ఏడు సంవత్సరాల గడువును సూచించారు. వచ్చే అక్టోబరు నుంచి ఈ గడువు నిర్ణయించాలనే షరతుతో శ్రీ దేశాయ్ సమ్మతించారు.

ఎ. ఐ. సి. సి. చర్చకు సుశీలా నయ్యార్ సమాధానం

చర్చకు డాక్టర్ సుశీలానయ్యార్ సమాధానం చెబుతూ చట్టం లేకుండా మద్యనిషేధం అమలు జరపడం అసాధ్యమని అన్నారు.

పదేళ్ళలో మద్యనిషేధాన్ని చట్టరీత్యా గాకుండా అమలు జరపాలని అభిప్రాయం పడినట్టయితే అది 'కంటి తుడుపు' కాగలదని ఆమె అన్నారు.

అయితే సవరణను తాను ఆమోదిస్తున్నానని కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రాలన్నింటికి ఒకే విధానం వుండాలని ఆమె అన్నారు.

ఇంతకుపూర్వం మద్యనిషేధానికి అనుకూలంగాను. వ్యతిరేకంగాను తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి

సాంఘిక సంస్కరణ వాదులు చట్టరీత్యా కాకుండా ప్రజల అభిప్రాయాలను, మార్పిడం ద్వారా మద్యనిషేధాన్ని అమలు జరపాలని అన్నారు.

"యంగ్‌టర్క్స్"తరపున శ్రీ మోహన్ ధారియా ప్రసంగిస్తూ మొత్తం దేశంలో మద్యనిషేధం అమలుపరచడం కాంగ్రెసుకు సాధ్యపడదని స్పష్టపరిచారు.

విద్యోగం, ఇతర ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి బదులు ఎ. ఐ. సి. సి. తన శక్తి యుక్తులను మద్యనిషేధం సమస్యపై వినియోగిస్తున్నదని ఆయనఅన్నారు.

హరిజన రచయితల సమావేశం

డిసెంబర్ 30 నుంచి మూడు రోజులపాటు జరపాలని నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6—రాష్ట్రంలో హరిజనుల, వెనుకబడిన తరగతులకు చెందిన రచయితల, కవుల సమావేశాలు ఇక్కడ డిసెంబర్ 30 నుంచి మూడు రోజులపాటు జరుగుతాయి. సమావేశాలకు సుప్రసిద్ధ కవి శ్రీ గుర్రంజాషువా అధ్యక్షత వహిస్తారు.

సమావేశాలకు సన్నాహాలు పూర్తిచేసే నిమిత్తం కాసనాత్యులు శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. సమావేశాలకు హాజరయే ప్రతినిధులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తారు.

ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ నంబూరి దుర్వాసమహర్షి ఒక ప్రకటన చేస్తూ హరిజన, వెనుకబడిన కులాల రచయితలు కవులు ప్రతినిధులుగా హాజరు కాదలచుకున్నవారు "ఆహ్వానసంఘం 10-1-577 చింతల బస్తీ హైదరాబాద్-4"కి చిరునామాకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నారు.

అదిలాబాద్ జిల్లా గ్రామంలో దొంగతనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— అదిలాబాద్ జిల్లా శైవాయిపేట గ్రామంలో దొంగల ముఠా ఒక ఇంటిలోని వారిని రివాల్వర్లతో బెదిరించి రెండువేల రూపాయల నగదు, విలువయిన వస్త్రాలు తీసుకొని పారిపోయినట్టు తెలుస్తున్నది.

ఇక్కడకు అందిన ఒక అధికార సమాచారం ప్రకారం నవంబరు ఒకటవ తేదీన తొమ్మిదిమంది దొంగలముఠా ఆ ఇంటి వద్దకు వచ్చి బెదిరించారని. తరువాత గాలిలోకి రివాల్వర్లు ప్రేల్చి ఇంటిలోని వారిని బయటకు వెళ్ళగొట్టి ఇంట్లోవున్న నగదు, బట్టలు దోచుకొని పోయారని తెలుస్తున్నది.

పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

గాంధీజీ శతజయంత్యుత్సవాల సందర్భంగా మందేవరం గ్రామం వద్ద గాంధీజీ మెమోరియల్ హాల్ నిర్మించాలని చెంగల్పట్ జిల్లా కట్టంకులత్తూర్ వందయతీ యూనియన్ నిర్ణయించింది.

"ప్రధానికి మద్దతుఇవ్వండి"

శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

కున్నానగర్, నవంబరు 5— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి పూర్తిమద్దతు యివ్వాలని, అందుమూలంగా అమెదేశాన్ని ముందుకుతీసుకువెళ్ళగలుగుతుందనికాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రధాన మంత్రిని కొనియాడుతూ యీ విషయం చెప్పారు.

"ఆమెను బలపరచవలసిన విధి మనందరిపైనా ఉన్నది. శ్రీమతి గాంధి తెలివితేటలు గలవారు. ఆమె తండ్రి గుణగణాలన్నీ ఆమెకున్నాయి. దేశాన్ని ముందుకు తీసుకెళ్ళగల సామర్థ్యం ఆమెకు ఉన్నది" అని కూడా అన్నారు.

"నేను నా భార్య చెప్పినట్టు నడుచుకుంటాను, ఎందుకంటే పురుషుల కంటే స్త్రీలు తెలివిగలవారని నాకు నమ్మకం కలిగింది." అని ఆయన చలోక్తిగా అనడంతో, ప్రజలు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

రష్యన్ విప్లవ వార్షికోత్సవం

ప్రాగ్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు జాగ్రత్తలు

ప్రాగ్. నవంబర్ 5— గురువారం నాడు జరగనున్న రష్యన్ విప్లవ వార్షికోత్సవం సందర్భంలో ఎట్టి కల్లోలం చెలరేగకుండా వివారించడానికి వీలుగా ప్రాగ్ ప్రాంతంలోని బ్యారక్స్‌కు చెకోస్లొవాక్ సైనిక దళాలను తరలించినట్టు విన్న ఇక్కడ కమ్యూనిస్టు వర్గాలు తెలియజేశాయి.

గాంధి శతజయంతిపై తీర్మానం ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

లుండడం సహజమేనని" శ్రీ మురార్జీ చెప్పారు.

ఈ కార్యక్రమంలో విశ్వాసం కలిగిన వారు. విశ్వాసం లేనివారి కంటే ఎక్కువ నిజాయితీతో కార్యక్రమం విజయానికి కృషి చేయాలని. విన్న పార్టీ ఆమోదం పొందిన మద్యనిషేధం తీర్మానాన్ని అమలు చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేయడం ప్రతి సభ్యుని కర్తవ్యమని ఆయన ఉద్బోధించారు.

శ్రీ అతుల్య ఘోష్ సూచన

శ్రీ మురార్జీ దేశాయ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని వర్కింగ్ కమిటీలో సీనియర్ సభ్యుడు శ్రీ అతుల్యఘోష్ బలపరచారు. గాంధీజీ శత జయంత్యుత్సవాలను నిర్వహించడం ఇండియాకు మిక్కిలిగర్వకారణమని సాంఘిక, ఆర్థికరంగంలో అన్ని రకాలకు చెందిన అసమానతల రూపుమాపడానికి కృషి చేసిన విప్లవవీరుడు "గాంధీజీ" అని శ్రీ అతుల్యఘోష్ అభివర్ణించారు.

అందువల్ల గాంధీజీ శతజయంత్యుత్సవ కార్యక్రమం నాలుగు అంశాలకు మాత్రమే పరిమితం కాకుండా వుండడం అవసరమని ఆయన అన్నారు.

పోషణీయం లక్ష్య సాధనకు కృషి చేస్తున్న కాంగ్రెసు ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోని అధికారులకు, పనివారికి మధ్య సంబంధాలలోని అసమానతలను తొలగించాలని, అప్పుడే వారి మధ్య సంబంధాలు సుహృద్భావంతో కూడినవిగా వుండగలవని శ్రీ అతుల్యఘోష్ సూచించారు.

గాంధీజీ ప్రబోధించిన శాంతి, అహింస పద్ధతి ద్వారా ఇండియా గొప్ప ప్రగతిని సాధించినదని, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా గత రెండు దశాబ్దాల కాలంలో ఇండియా సాధించినంత ప్రగతిని రష్యా కూడా సాధించలేదనీ, రష్యా ప్రజలలో కనీసం నూటికి ఒక్కరికి కూడా ఇండియాలో వున్నంత వాక్స్వాతంత్ర్యం లేదని శ్రీ అతుల్యఘోష్ వివరించారు.

రాష్ట్ర ప్లానింగ్‌ను ప్రజాస్వామ్య పద్ధతిలో చేపట్టడం ద్వారా ఇండియా గొప్ప కార్యాన్ని సాధించినదని, ఇట్టి చర్య సుప్రసంగంలో ఇంకను మన్నెన్న దూ ఎవరూ గైకొనలేదని, సాధించిన ఫలితాలు కూడా ప్రశస్తంగా వున్నవని శ్రీ అతుల్యఘోష్ తెలియజేశారు.

తీర్మానం ముసాయిదాకు 25 సవరణలు

గాంధీజీ శతజయంత్యుత్సవ సంవత్సరానికి సంబంధించిన కార్యక్రమాలను వివరించే తీర్మానం ముసాయిదాకు 25 సవరణలను ప్రతిపాదించడం జరిగింది.

మద్రాసుకు చెందిన శ్రీ ఎన్. మహాలింగం ప్రసంగిస్తూ. దేశ విద్యా విధానంలో మార్పులు చేయాలని కోరారు. గాంధేయ సిద్ధాంతాలను బోధించే విద్యకు ప్రాధాన్యత నివ్వడం ద్వారా విద్యా విధానాన్ని విద్యా మంత్రిత్వ శాఖ మార్పులు చేయాలని ఆయన కోరారు గాంధేయ విధానాల బోధన యావత్తరాన్ని ఉద్దీపింపచేయ గలవని అన్నారు.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా (బీహార్) మాట్లాడుతూ ఈ తీర్మానం "అసమగ్రం అసమంజసం"గా వున్నదని అన్నారు.

కార్యక్రమాన్ని అమలు చేయడంకోసం శ్రమించి పనిచేయాలని ప్రబోధించడానికి వీలుగా ఆ తీర్మానంలో ఏమీలేదని, ఆయన అన్నారు.

కాంగ్రెసు పునరుజ్జీవనకు చర్యలు : మిశ్రా సూచన

మహాత్మాగాంధి సిద్ధాంతాలకు అనుగుణంగా కాంగ్రెసు పార్టీని పునరుజ్జీవింపజేయాలని శ్రీ మిశ్రా సూచించారు.

1967 ఎన్నికల తరువాత దేశంలో "నైతిక సంక్షోభం" ఏర్పడినదని, కాంగ్రెసువాదులు నాయకత్వం కూడా సత్యాన్ని ఎలికి. అహింస. నిస్వార్థం సిద్ధాంతాలను అనుసరిస్తేనేతప్ప ఈ సంక్షోభం తొలగిపోదని ఆయన అన్నారు.

గాంధీజీ హత్య చేయబడిన ప్రదేశాన్ని జాతీయ స్మారక చిహ్నంగా రూపొందించాలని శ్రీ మిశ్రా సూచించారు. ఈ కార్యక్రమ సాధనకు, అవసరమైన ఎడంలో కాంగ్రెసు అధ్యక్షుడు. ప్రధాని సత్యాగ్రహం చేయడానికి సిద్ధంకావాలని ఆయన కోరారు.

తీర్మానం ఆమోదం

గాంధీ శతజయంతిపై అధికార తీర్మానాన్ని ఎ. ఐ. సి. సి. నేటి పాయంత్రం ఆమోదించింది.

బొంబాయి ప్రదేస్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. కె. హనీఫ్కా ప్రతిపాదించిన సవరణను కూడా ఆమోదించడం జరిగింది.

విజయవాడలో పది దుక్కుల వర్షం

విజయవాడ, నవంబరు 6— విన్న ఉదయంనుంచి నేటి ఉదయంవరకు సుమారు పది దుక్కుల వర్షం పట్టణంలో కురిసినది.

పట్టణంలోని రోడ్లు అన్నీ వర్షం నీటి వల్ల మోకాలు లోతున మునిగిపోయాయి. పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి

కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రధాని ఇందిరాగాంధి వివరణ

కున్నానగర్. నవంబరు 5— కాంగ్రెసేతర రాష్ట్రప్రభుత్వాలతో కేంద్రప్రభుత్వం సహకరించడం లేదనడం సరికాదని ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ చెప్పారు.

గోవా కాంగ్రెస్ పార్టి ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆమె యీ విషయం చెప్పారు. ఆ ప్రభుత్వాలకు పూర్తి సహకారంయిస్తున్నామని కూడా ఆమె చెప్పారు.

వాటి లోపాల మూలంగాను. అంతర్గతమైన తగాదాల మూలంగాను అనేక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు పడిపోయాయని ఆమె చెప్పారు.

కొన్ని సందర్భాలలో కేంద్రం జోక్యం కలుగజేసుకోవలసి ఉంటుందని కూడా ఆమె చెప్పారు.

విదేశీ సహాయం సంపాదించడంలో ఉన్న ఇబ్బందులను గురించి వివరించి, "మన కాళ్ళపై మనం నిలబడి, అత్యవసర వస్తువుల విషయంలో స్వయంసమృద్ధి సాధించాలి"అని చెప్పారు.

ఐక్యంగావుండి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి అభివృద్ధికి కొద్దిరోజులని ప్రజలకు ఆమె విజ్ఞప్తిచేశారు, విదేశీ సహాయంపై ఆధారపడద్దన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప కూడా సభలో ప్రసంగించారు. మార్పు గోవా అభివృద్ధికి వెంటనే ఒక పథకాన్ని చేపట్టాలని ఆయన ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయం, విద్యుచ్ఛక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన చెప్పారు.

విజయవాడలో అన్నదానం

విజయవాడ, నవంబర్ 5— ఇక్కడ సీతానగరంలోని విజయకీలాద్రిపైగల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో శ్రీ వెల్చి రత్నబాయి పబేర్ పేరిట మొన్న ఆదివారంనాడు 2500 మందికి అన్నదానం చేశారు.

ప్రభుత్వోద్యోగుల సర్వీసు పరిస్థితులు

ఇబ్బందుల తొలగింపుకు యంత్రాంగం ఏర్పాటు ప్రతిపాదనపై కేంద్రం పరిశీలన

పానాజీ, నవంబరు 5—

సర్వీసు కండిషన్స్ విషయంలో తన ఉద్యోగులతో వచ్చే వివాదాల పరిష్కారానికి సమర్థమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేసే విషయం కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

అత్యవసర సర్వీసులలో ఉన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులు, ఇతరులు సమ్మెచేయకుండా నిషేధించడానికి తీసుకురా తలపెట్టిన బిల్లు దృష్ట్యాను. సెప్టెంబరు 19 వ తేదీన జరిగిన లాంఛనసమ్మె అనంతరం ప్రస్తుతం ఉన్న సంయుక్త సంప్రతింపులసంఘం పని స్తంభింపడం మూలంగాను యిప్పుడు ఈ విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రస్తుతం ఉన్న సంయుక్త సంప్రతింపుల సంఘాన్ని ఉంచడమా లేక వని విధానాన్ని సవరించడమా లేక కొత్త ఏర్పాటు చేయడమా అనే విషయంలో ప్రభుత్వం యింకా ఒక నిర్ణయానికిరాలేదు.

రాజ్యాంగంలోని 19 వ నిబంధనకింద పౌరులకు హామీ యిచ్చిన ప్రాథమిక హక్కులకు భంగం కలుగకుండా, ఉద్యోగులు, ఇతర అత్యవసర సర్వీసులలో ఉన్నవారు సమ్మెచేయకుండా చట్టంద్వారా నిషేధించవచ్చునని ప్రభుత్వం సంతృప్తి పడినట్లు అధికార వర్గాలు నేడిక్కడ తెలియజేశాయి.

ఉద్యోగుల ఇబ్బందులను తగిన యంత్రాంగం ద్వారా త్వరగా పరిష్కారం చేయవలసిన అవసరం గురించి ప్రధాన మంత్రి యిటీవల క్యాబినెట్ కార్యదర్శికి వ్రాసిన లేఖలో నొక్కిచెప్పారు. ఆ లేఖ కాపీలను ఉపప్రధానికి, హోం శాఖమంత్రికి కూడా పంపించారు.

ఉద్యోగులు ఎంత కాలం సమ్మె చేయకుండా నిషేధించాలనే విషయం హోం మంత్రిత్వశాఖ యింకా నిర్ణయించలేదని తెలుస్తున్నది. యంత్రాంగం ఏర్పాటుకు తీసుకునే వ్యవధి, కొంతమంది ఉద్యోగులపై ఉన్న కేసులను పరిష్కరించడానికి న్యాయస్థానాలు తీసుకునే వ్యవధినిబట్టి నిషేధకాలాన్ని నిర్ణయించవచ్చు ననుకుంటున్నారు.

ఈ కాలాన్ని ఒక సంవత్సరానికి పరిమితం చేయాలని కొన్ని వర్గాలు సూచించినప్పటికీ, అయిదు సంవత్సరాలుగాని లేక అంతకంటే కొద్దిగా తక్కువగాగాని ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నది.

సెప్టెంబరు 19 వ తేదీన సంబంధించి ఉద్యోగులపై పెట్టిన కేసులను ఉపసంహరించాలనే ఉద్దేశం ఉన్నట్లు కేరళ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి యింతవరకు తెలియజేయలేదని అధికారవర్గాలు తెలియజేశాయి. అదేవిధంగా కేంద్రప్రభుత్వం కూడా ఆ కేసుల విషయంలోరాష్ట్రప్రభుత్వానికు ఎలాంటి సూచనలు పంపించలేదని కూడా ఆ వర్గాలు తెలియజేశాయి. చట్టం ప్రకారం, సాక్ష్యం లేని కేసులను ఉపసంహరించుకోవాలిగాని, ఇతర వాటి విషయంలో అలా చేయడానికి వీలులేదు.

కేంద్ర రిజర్వు పోలీసు చట్టంలో కూడా ప్రాసిజరును సంబంధించిన మార్పులు చేయాలని మాత్రమే ప్రభుత్వం తలపెట్టినట్టు ఆ వర్గాలద్వారా తెలిసింది.

కేంద్ర రిజర్వు పోలీసులను రాష్ట్రాలకు పంపించే విషయంలో కేరళ ముఖ్యమంత్రి ఆ దళాలను పంపించేవిషయం ప్రశ్నించలేదని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రతించిగాని లేక తెలియజేసిగాని పంపించాలా అనే రాజకీయ సమస్యను ఆయన లేవనెత్తారని ఆ వర్గాలు తెలియజేశాయి.

తెలంగాణా ప్రాంతం శాసనసభ్యుల సమావేశం

ఈ నెలలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— "తమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం" గురించి చర్చించే నిమిత్తం తెలంగాణా ప్రాంతానికిచెందిన శాసనసభ్యుల సమావేశం ఈ నెలలో వరంగల్‌లో జరుగనున్నట్టు తెలుస్తున్నది.

సమావేశాల కన్వీనర్ శ్రీ టి. మదుసూధనరావు ఒక ప్రకటన చేస్తూ ఈఉద్యమం ఒక వ్యక్తిపై లేదా ప్రాంతంపై కాదని ఎంతోకాలంనుంచి నిర్లక్ష్యం చేయబడిన తెలంగాణా ప్రజలకు న్యాయం చేకూర్చడానికి మాత్రమేనని పేర్కొన్నారు.

తెలంగాణా ప్రజలకోర్కెలను ప్రభుత్వం కాని, ముఖ్యమంత్రి కాని పరిగణించుకోనడం లేదని ఆయన ఆరోపించారు.

పోచంపాడు ప్రాజక్టు నిర్మాణం వచ్చే రెండు ఏళ్ళలోను పూర్తికాగలదని ప్రభుత్వం హామీ ఇవ్వాలని ఆయనకోరారు.

సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు. వ్యాపారస్తులు పాల్గొనగలరని ఆయన తెలియజేశారు.

సమావేశంలో అన్నిపార్టీల ప్రతినిధులు పాల్గొనగలరని ఆయన వెల్లడించారు.

రాజమండ్రిలో హోటళ్ళ మూసివేత

పాల సంఘాలకు, హోటలు యజమానులకు తగాదావల్ల ఏర్పడిన పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 6— పట్టణంలో నిన్నటి రోజున కాఫీ హోటళ్ళు, టీ దుకాణాలు మూతపడ్డాయి.

పాల ధర నిర్ణయంపై ఏర్పడిన తగాదాయిదా ఇంతవరకు పరిష్కారం కానందువలన తూర్పు గోదావరిజిల్లా పాల మార్కెటింగ్ సొసైటీలు పాల సరఫరా నిలిపివేసింది. అందుకు నిరసనగా కాఫీ హోటళ్లు మూసివేశారు.

ప్రస్తుతం పాలు లీటరు 85 పైసలు అమ్ముతున

క్రీడాభిరామం

తంతి-తపాలా ఫుట్‌బాల్ పోటీలు

రెండవ రౌండుకు ఆంధ్రప్రదేశ్ చేరిక

మొదటి రౌండు మ్యాచ్‌లో 15-1 స్కోరుతో మధ్యప్రదేశ్ జట్టుపై ఘనవిజయం

న్యూఢిల్లీ, నవంబర్ 6—

ఇక్కడ నిన్న జరిగిన అఖిల భారత తంతి-తపాలా ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు 15-1 స్కోరుతో మధ్యప్రదేశ్‌ను ఓడించి రెండవ రౌండుకు చేరుకున్నది.

మరొక మొదటి రౌండు మ్యాచ్‌లో మైసూరు జట్టు 9-0 స్కోరుతో రాజస్థాన్‌పై గెలుపొందింది.

మొదటి రౌండు మ్యాచ్‌ల ఫలితాలు: మహారాష్ట్ర 5-0 స్కోరుతో ఉత్తర ప్రదేశ్‌ను ఓడించగా ఢిల్లీ 4-1 స్కోరుతో గుజరాత్‌ను ఓడించింది.

ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ జట్టుల మధ్య ఆట 1-1 స్కోరుతో డ్రా అయింది.

జూనియర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

వాయిదా

హైదరాబాద్, నవంబర్ 6—ఇక్కడ వచ్చే నెల తేదీ నుంచి జరగవలసియున్న దక్షిణ మండలం జూనియర్ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్స్ 15వ తేదీకి వాయిదా పడ్డాయి.

మైసూరు జట్టు ఉపసంహరణ వలితంగా ఛాంపియన్‌షిప్స్‌ను వాయిదా వేయడం జరిగినట్లు ఆంధ్ర ఎడెక్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కరిముద్దీన్ మొన్న ఇక్కడ ప్రకటించారు.

టోర్నమెంట్స్ కార్యక్రమం వివరాలను కూడా టోర్నమెంటు కమిటీ ఈ కింది విధంగా ప్రకటించింది

ఆంధ్రప్రదేశ్-కేరళ మధ్య 15 వ తేదీన కేరళ-మద్రాసుల మధ్య 16 వ తేదీన మద్రాసు-ఆంధ్రల మధ్య 17 వ తేదీన మ్యాచ్‌లు జరుగుతాయి

సంయుక్త హైద్రాబాద్-మద్రాసు జట్టుపై వరంగల్లు ఓటమి

వరంగల్లు, నవంబర్ 6 — నిన్న ఇక్కడ జరిగిన ఎగ్జిబిషన్ క్రికెట్‌మ్యాచ్‌లో హైదరాబాద్-మద్రాసు సంయుక్త జట్టు 58 పరుగులతో వరంగల్లు జట్టును ఓడించింది.

స్కోరు వివరాలు: సంయుక్త హైదరాబాద్-మద్రాసు జట్టు: 244 (అమీన్ 61 నాట్‌ఔట్, ఇందర్‌రాజ్ 45, నరేష్ అహ్మంద్ 41, నరేందర్ పటేల్ 34, అశోక్‌కుమార్ 4 వికెట్లకు 37. మనోహర్ 2 వికెట్లకు 50)

వరంగల్ జట్టు 186 పరుగులు (మనోహర్ 58 రామారావు 43 నాట్‌ఔట్ అశోక్ మురి 28 రియాజుద్దీన్ 21 నరేందర్ పటేల్ 2 వికెట్లకు 12)

ఉస్మానియా జట్టుపై ఆంధ్ర ఓటమి

అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీల ఫలితాలు

మదురై, నవంబర్ 6— ఇక్కడి మధుర కాలేజీ కోర్టులలో నిన్న జరిగిన దక్షిణ మండలం అంతర్-విశ్వవిద్యాలయం వాలీబాల్ టోర్నమెంట్ క్వార్టర్స్ ఫైనల్స్‌లో గెలుపొంది మదురై, ఉస్మానియా జట్టులు సెమీఫైనల్స్‌కు చేరుకొన్నాయి.

మదురై యూనివర్శిటీ 15.12. 18.16 స్కోరుతో వెంకటేశ్వర జట్టును ఓడించగా, ఉస్మానియా జట్టు 15.8, 15.10 స్కోరుతో ఆంధ్రను ఓడించింది.

సెమీఫైనల్స్‌లో మదురై జట్టు మైసూరుపై ఆడుతుంది. ఉస్మానియా జట్టు కేరళపై ఆడుతుంది.

సామర్లకోటలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

సామర్లకోట, నవంబర్ 6— ఇక్కడ మొన్న జరిగిన టి. డబ్ల్యు. కేటో మెమోరియల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో కాకినాడ జయశ్రీ క్లబ్ 29-20, 16-29, 29-19, 29-21 స్కోరుతో రాజమండ్రి భారత మోటార్స్ జట్టును ఓడించి ఎతకాన్ని కైవసం చేసుకొన్నది.

భీమవరంలో రోడ్‌ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ డివిజనల్ గేమ్స్

భీమవరం నవంబర్ 6— మొన్నటితో ఇక్కడ ముగిసిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ డివిజనల్ గేమ్స్‌లో కొవ్వూరు డిపో జట్టు ఏలూరు డిపో జట్టును ఓడించి బాడ్మింటన్ ఫైనల్‌ను గెల్చుకున్నది.

కబడ్డీ ఫైనల్‌లో ఏలూరు డిపో కొవ్వూరు డిపోను ఓడించింది.

ఈ క్రీడోత్సవాలకు మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు. పశ్చిమ గోదావరి డివిజినల్ కంట్రోలర్ శ్రీ టి. జి. రామచంద్రన్ విజేతలకు బహుమతి ప్రదానం గావించారు.

శ్రీ వి. రాజగోపాల్ అధ్యక్షత వహించారు.

కొవ్వూరు క్రికెట్ క్లబ్ విజయం

కొవ్వూరు, నవంబర్ 6— మొన్న ఇక్కడ జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో కొవ్వూరుకు చెందిన కొవ్వూరు క్రికెట్ క్లబ్ అయిదు వికెట్లకు 75 పరుగులను సాధించి, రాజమండ్రికి చెందిన నేవనల్ క్రికెట్ క్లబ్‌ను ఓడించింది.

రాజమండ్రి జట్టు 72 పరుగులను చేసింది. (ప్రేమచందర్ 27, ప్రసాద్ 25. జి. కృష్ణసాగర్ 4 వికెట్లకు 15, గోపి 3 వికెట్లకు 15).

మంగినపూడివద్ద రెండు లక్షల మంది సముద్ర స్నానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మచిలీపట్టణం, నవంబర్ 6— కార్తీక పూర్ణిమ చిలకలపూడి శ్రీ పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగినపూడివద్ద నిన్న రెండు లక్షల మంది సముద్ర స్నానాలు చేశారు.

పాండురంగస్వామి ఉత్సవాలు అక్టోబరు 30 వ తేదీనాడు ప్రారంభమయి నిన్నటితో ముగిసినవి.

కోడ్డు రవాణా సంస్థవారు ఇక్కడ నుంచి మంగినపూడికి ప్రత్యేక బస్సులు నడిపారు. గత అయిదు సంవత్సరాలలోను ఎప్పుడు లేనంతగా ఈ సంవత్సరం యాత్రీకులు వచ్చారు.

బందరుకు శ్రీ బి.ఎస్.మూర్తిరాక

మచిలీపట్టణం, నవంబర్ 6— కేంద్ర ఆరోగ్య శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నిన్న ఇక్కడికి వచ్చారు. ఆయన ఎక్షుత్యానువర్తిని సందర్శించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వహాబ్‌తో ఆస్పత్రి సమస్యల గురించి చర్చించారు మంత్రి కాటూరువద్ద నిర్మాణంచబడుతున్న ట్యూబెర్క్యులోసిస్ శిబిరం సందర్శిస్తారు

శ్రీకాకుళం తుపాను బాధితులకు సహాయం

శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 6— శ్రీకాకుళం జిల్లాలో తుపానుకు గురిఅయిన ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ పానుభూతి తెలియజేశారు

అవసరమైన సహాయం అందించడంలో ఏ మాత్రం అశ్రద్ధ జరగబోదని ఆయన హామీ ఇచ్చారు

తుపానువల్ల నష్టపడిన ప్రాంతాలలో పర్యటించే నిమిత్తం రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి ఈ నెల పదవ తేదీన శ్రీకాకుళం జిల్లాకు వెళుతున్నారు

బాధితులకు సహాయం అందించే సందర్భంగా అక్కడి కక్కడే నిర్ణయాలు చేయాలని శ్రీ తిమ్మారెడ్డికి ముఖ్యమంత్రి సూచించినట్టు తెలుస్తున్నది.

తుపాను బాధిత ప్రాంతంలో పర్యటించడానికి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ విఠల రావు ఇప్పటికప్పుడే బయలుదేరి వెళ్ళారు.

ఒంగోలు వద్ద లభ్యమయే ముడి ఇనుము

కొనడానికి జపాన్ ఆసక్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— ఒంగోలు సమీపంలో లభ్యమయే ముడి ఇనుమును కొనడానికి జపాన్ ఆసక్తి చూపినట్టు ఇక్కడి అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వంజపాన్ కంపెనీలతో సంప్రతింపులు జరుపుతున్నదట.

ఒంగోలు వద్ద లభ్యమయే ముడి ఇనుములో 30, 35 శాతం మాత్రమే ఇనుము లభ్యం కాగలదు. అయినప్పటికి ఎగుమతి సౌకర్యాల దృష్ట్యా జపాన్ కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నది. అతి సమీపంలో వున్న ఎగుమతి కేంద్రం వాడరేవు. కాకినాడ, మచిలీపట్టణం రేవుల తరువాత ఈ రేవు అభివృద్ధి పరచాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

వచ్చే నెలనుంచి ఒంగోలువద్ద డ్రిల్లింగ్ కార్యక్రమాలు ప్రారంభిస్తారని తెలియవస్తున్నది.

రైల్వేబోర్డు ఆఫీసులో కంప్యూటర్ ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 6— భారతీయ రైల్వేల ఆధునికీకరణ, యాంత్రీకరణలో భాగంగా రైల్వే మండలి ఆఫీసులో ఎలక్ట్రానిక్ కంప్యూటర్ నెలకొల్పబోతున్నారు.

రైల్వేభవన్ నార్త్ బ్లాకు తుదిలో కొంతభాగం ఖాళీచేసి అక్కడ కంప్యూటర్ నెలకొల్పుతున్నారు.

ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సాంకేతిక నిపుణులు 24 గంటలు నిర్విరామంగా పని చేస్తున్నారు.

దీనితో రైల్వేలలో మొత్తం పది కంప్యూటర్లు వుంటాయి.

రైల్వే మండలి కార్యాలయం వద్ద స్థాపించబోతున్న కంప్యూటర్ బ్రాడ్‌గేజి మార్పుల పాయింట్లను కనిపెట్టి చూస్తూ వుండగలదు. వ్యాగన్ల కదలికను పర్యవేక్షించ గలదు. ప్యాసింజర్ కోచీలరాకపోకలను గూడా ముందు ముందు గమనిస్తూ వుండగలదు. ఈ కంప్యూటర్‌పై బాధ్యత వహించడానికి అయిదుగురు అధికారులను 12 మంది సాంకేతిక సిబ్బందిని నియమించినట్టు తెలుస్తున్నది.

ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ హౌస్‌లో ఆంధ్రప్రదేశ్ సమాచార కేంద్రానికి కేంద్ర మంత్రి శ్రీ షా ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

సోమశిల సాధనకు శ్రీ రఘునాథరెడ్డి మద్దతు

రాపూర్ తాలూకాలో రెండు నీటిపారుదల పథకాలకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, నవంబర్ 6—

పెన్నానది మీద సర్వసమృద్ధమైన సోమశిల ప్రాజెక్టు నిర్మాణానికి తాను ఇచ్చే మద్దతుపై నమ్మకం ఉంచవచ్చునని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి, కంపెనీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి మొన్న రాపూర్ తాలూకాలోని గుండ్లపల్లివారు, కణుపురుపల్లి చెరువు పథకాన్ని ప్రారంభిస్తూ నెల్లూరు జిల్లా నాన్-డెల్టా తాలూకా ప్రజలకు హామీ ఇచ్చారు.

సోమశిల ప్రాజెక్టు నిర్మాణం వలన కలిగే లాభాలు ముఖ్యంగా ఆత్మకూరు, రాపూరు, గూడూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేట తాలూకాలకు దక్కే విధంగా ప్రాజెక్టు ప్లానులను, అంచనాలను రూపొందించవలసినదిగా తాను ఇదివరకే కేంద్ర జలవిద్యుత్ నీటి పారుదల మంత్రికి సూచించినట్టు ఆయన చెప్పారు.

మొన్న ఆయన రాపూరు తాలూకాలోని గుండ్లపల్లి వారు, కణుపురుపల్లి పథకాన్ని, వెలికంశేరు, బోరేపల్లి సప్లయి ఛానెల్‌ను ప్రారంభించారు.

నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.

పెన్నానదీ జలాలు పూర్తిగా జిల్లాలోని అన్ని దక్షిణాది తాలూకాలకు దక్కవలసిన అవసరంపై రాష్ట్ర ముఖ్యమంత్రిని, కేంద్ర ప్రణాళికా సంఘాన్ని ఒప్పించగలందులకు కర్నూలు జరుపగలనని ఆయన రైతులతో అన్నారు.

మద్రాసుకు మంచినీటి సదుపాయం తీరగలందులకు మద్రాసు ప్రభుత్వం కూడా ఈ సోమశిల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కొంత ఉత్సాహం చూపుతున్నదని, అందువలన ఈ పథకం అమలుకావడంలో ఆ ప్రభుత్వ సహకారం కోసం కూడా మద్రాసు ప్రభుత్వంతో చర్చించగలనని శ్రీ రఘునాథరెడ్డి తెలియజేశారు.

గుండ్లపల్లి వారు, కణుపురుపల్లి చెరువు పథకానికి 3 లక్షల 10వేల ఖర్చు అవుతుందని అంచనా.

ఈ పథకంవలన ఇక్కడకు 33 మైళ్ళ దూరంలో వున్న చినగోవరం, కణుపురుపల్లి గ్రామాలలోని 311 ఎకరాలు సాగుబడి క్రిందకు వస్తుంది.

వెలికంశేరు బోరేపల్లి అనకట్టకు ఖర్చు 3 లక్షల 70 వేలు ఖర్చు అవుతుంది. దీని వలన గూడూరు-రాయపూరు రోడ్డుకు దక్షిణంగా ఎదిహేడు మైళ్ళ దూరంలోవున్న బోరేపల్లి గ్రామంలో 583 ఎకరాలు పెద్దం కాగలదని అంచనా.

ఈ రెండు పథకాల క్రింద వచ్చే ఆయకట్టు రైతులు ఈ జలాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

గుండ్లపోలులో

ఇక్కడకు 48 మైళ్ళ దూరంలో వున్న గుండ్లపోలు గ్రామంలో కుటుంబ నియంత్రణ కేంద్ర భవనాన్ని శాసన సభ్యులు శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రారంభించారు.

పథకం శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.

నెల్లూరు కోవ్వూరు తాలూకాలకు చెందిన కొందరు ఇటీవల జరిపిన రహస్య సమావేశాలలో రెండు తాలూకాలలోని వ్రస్తుత డెల్టా ఆయకట్టును స్థిరీకరించేందుకుగాను సోమశిల ప్రాజెక్టు పథకాన్ని మార్పు చేయడానికి క్షుద్ర ఎత్తినట్టు తెలుస్తున్నదని, ఇందువలన అయిదు మెట్ట తాలూకాలకు తీవ్రమైన హాని జరుగుతుందని, యాభై సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టుకు ఆందోళన చేస్తున్న నెల్లూరు జిల్లా దక్షిణాది ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగిరాదని శ్రీ చంద్రశేఖరరెడ్డి అన్నారు.

పూర్తి స్వరూప స్వభావాలగల సోమశిల ప్రాజెక్టు పథకాన్ని అమోదించేటట్టు చూడవలసిందిగా ఆయన కేంద్రమంత్రి శ్రీ రఘునాథరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ఈ జిల్లా ప్రజల శ్రేయస్సార్థం, సమయం వర్గ రాజకీయాలలో వృధా అయి పోతున్నాయని. నెల్లూరు జిలాలో 'రాజకీయ గహణం' విడిపోయింది కనుక త్వరలో జిల్లాకు మంచి రోజులు రావచ్చునని ఆశిస్తున్నట్టు శ్రీ చంద్రశేఖరరెడ్డి వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి, రఘునాథరెడ్డిల సారథ్యంలో నాయకత్వం వహిస్తున్న శ్రీ ఆనం సంజీవరెడ్డి నాయకత్వంలో నెల్లూరు జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చెందగలదని తాను భావిస్తున్నట్టు శ్రీ చంద్రశేఖరరెడ్డి అన్నారు.

సోమశిల ప్రాజెక్టు గురించి శ్రీ ఆనం సంజీవరెడ్డి ప్రస్తావిస్తూ ఈ పథకం రూపొందితే జిల్లాలో వి అయిదు మెట్ట తాలూకాలలో తరచు ఏర్పడుతున్న కరువు కాటకాలు తీరిపోగలవని చెప్పారు.

ప్రాజెక్టు ఆయకట్టు క్రిందకు రాకుండా కనుక ఆత్మకూరు, కావలి, రాపూరు, వెంకటగిరి తాలూకాలను మినహాయించితే జిల్లాలో అతి తీవ్రమైన రాజకీయ ఎరిపీతి ఏర్పడుతుందని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

ఈ అయిదు తాలూకాలకు చెందిన ప్రజలు సర్వలక్షణ సమన్వితమైన ప్రాజెక్టు సాధనకు సుసంఘటితులై కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

పెన్నారు నదిజలాలలో 150 నుంచి 195 టి. ఎమ్. సి. లు ఎందుకు కొనుండా వృధా అయిపోతున్నాయని, బంగాళాఖాతంలో కలిసిపోయే ఈ ప్రవాహాన్ని సోమశిల రిజర్వాయర్‌లో నిలువరించినట్టయితే జిల్లాలోని అయిదు తాలూకాల పేద్యవు అవసరాలు తీర్చడానికి జలాలు ఉపయోగపడతాయని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

పథకం సాధనకు జిల్లాలోని అయిదు తాలూకాలను చెందిన ప్రజలు, సమితి అధ్యక్షులు కలసికట్టుగా ఆందోళన జరపాలని ఆయన సలహా ఇచ్చారు.

రాపూర్‌లో

రాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ, శ్రీయుతులు ఆనం సంజీవరెడ్డి, ఎస్. చంద్రశేఖరరెడ్డి గార్లు సమష్టి కృషిని, నాయకత్వాన్ని కొనియాడారు.

వారి నాయకత్వంలో తాను మద్దతు ఇస్తున్నట్టు శ్రీ రఘునాథరెడ్డి చెప్పారు.

శ్రీయుతులు కాకాని రమణారెడ్డి, అవుదు నారాయణరెడ్డి మంత్రికి స్వాగత పత్రం సమర్పిస్తూ పొదలకూరు, రాయపూర్ సమితులలో గల కరవు పరిస్థితులను ఎరుకపరచారు.

హైదరాబాద్‌లో కారు ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— దొంగ సారా తీసుకువెడుతున్న ఒక కారు విపరీత వేగంతో వెడుతూ హైదరాబాద్ ట్యాంకుబండ్ వద్ద తీవ్ర ప్రమాదానికి గురి అయినది. ఈ సందర్భంగా ఎవరూ గాయపడలేదు. పోలీసులు కారుడ్రైవరును మరొక వ్యక్తిని అరెస్టు చేశారు.

ముందు వెడుతున్న జీపును దాటి పోవాలని కారు డ్రైవరు ప్రయత్నించగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తున్నది. ట్యాంకుబండ్ గోడకు ఢీ కొన్న కారును క్రేన్ సహాయంతో ఈవలకు తీశారు.

శాంతి సమావేశంలో వియత్నాంగ్ ప్రతిపత్తి

వాషింగ్టన్, హానోయ్‌ల మధ్య విభేదాలు

పారిస్ చర్చల వాయిదాపట్ల దౌత్యవర్గాల విభ్రాంతి

పారిస్, నవంబర్ 6—

వియత్నాంగ్ రాజకీయ విభాగమైన జాతీయ విమోచన సమాఖ్య ప్రతినిధివర్గం ప్రతిపత్తి విషయమై విభేదాల కారణంగా విస్తృత శాంతి సమావేశానికి చేయదగు ఏర్పాట్లు గురించి అమెరికా, ఉత్తర వియత్నాం అధికారుల మధ్య జరిగిన చర్చలు నిన్న విఫలమైనాయి

అమెరికా శాంతి ప్రతినిధివర్గం ముఖ్య ప్రతినిధి శ్రీ విలియం జోడన్ విస్తృత శాంతి సమావేశంలో పాల్గొనడానికి మొన్న పారిస్ వచ్చిన జాతీయ విమోచన సమాఖ్య ప్రతినిధివర్గానికి స్థానప్రమాణాన్ని నిర్ణయించే విషయమై ఒప్పందానికి రాలేదని తెలిపారు.

అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గాలు కడపటన కొన్ని రోజులుగా సమావేశాలు జరిపి, విస్తృత సమావేశం నిర్వహణ విధానాన్ని గురించి చర్చించినట్టు శ్రీ జోడన్ తెలియజేశారు.

తదుపరి సమావేశం తేదీ నిర్ణయం కాలేదని. అది నిశ్చితం కాగానే అధికార ప్రకటన వెలువడగలదని ఆయన తెలిపారు.

జాతీయ విమోచన సమాఖ్యకు హానోయ్ కోరుతున్న విధంగా స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించడమా, లేక వాషింగ్టన్ అభిలషిస్తున్నట్టు ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గంలో భాగంగా పరిగణించడమా అన్న అంశంపై ఏకాభిప్రాయానికి రాలేకపోయినట్టు శ్రీ జోడన్ ప్రకటనపట్టి అర్థమౌతున్నది.

విస్తృత శాంతి సమావేశం వాయిదా పడడం పారిస్ దౌత్యవర్గాలకు దిగ్భ్రాంతి కలిగించింది. సైగాన్ ప్రతినిధివర్గం హాజరు కాకపోయినా శాంతి సమావేశం జరగగలదని వారు భావించారు.

శాంతి చర్చల వాయిదా: సైగాన్ వర్గాల సంతృప్తి

సైగాన్, నవంబర్ 6—విస్తృత శాంతి సమావేశం వాయిదా పడిందన్న వార్తనివి, నిడిక్కడ దక్షిణ వియత్నాం ప్రభుత్వాదికారులు సంతృప్తి చెందారు.

జాతీయ విమోచన సమాఖ్యకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడానికి నిర్ణయించినందుకు విరసనగా తమ ప్రతినిధి వర్గాన్ని విస్తృత సమావేశానికి పంపడానికి దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ గుయెన్ వాన్ థియూ నిరాకరించారు.

చర్చల వాయిదా దక్షిణ వియత్నాంలో అమోదయోగ్యమైన ఎద్దతులపై విస్తృత సమావేశం జరగడానికి దారితీయాలన్న ఆశాభావాన్ని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వ్యక్తం చేశారు.

అమెరికాపై హానోయ్ ఆరోపణ

హాంకాంగ్, నవంబర్ 6—విమాన దాడుల విరమణకు ప్రెసిడెంట్ జాన్సన్ ఉత్తరువు చేసిన తర్వాత తమ భూభాగంపై గూఢచారి చర్యలు జరిపేనిమిత్తం అమెరికా సైనిక విమానాలను పంపుతున్నట్టు విన్న ఉత్తరవియత్నాం ఆరోపించింది.

బేషరతుగా దాడుల విరమణను ప్రకటించిన తర్వాత అమెరికా గూఢచారి విమానాలు వియత్నాం డెమొక్రాటిక్ రిపబ్లిక్ గగనపరిధిలోకి చొచ్చుకొని రావడాన్ని కొనసాగించినట్టు ఉత్తర వియత్నాం విదేశాంగ శాఖ ప్రకటించింది

దక్షిణ వియత్నాంపై బాంబు దాడులను అమెరికా తీవ్రతరం చేస్తున్నట్టు కూడా ఈ ప్రకటన వెల్లడించింది.

సైగాన్‌కు ఆస్ట్రేలియా సలహా

కాన్‌బెరా, నవంబర్ 6—పారిస్ శాంతి చర్చలకు ప్రతినిధివర్గాన్ని పంపవలసిందిగా దక్షిణ వియత్నాంకు ఆస్ట్రేలియా సలహాఇచ్చినట్టు విన్న రాత్రి ప్రధాని జాన్ గార్టన్ ప్రకటించారు.

దక్షిణ వియత్నాం విధిస్తున్న వరతులను అవగాహన చేసికొన్నప్పటికి పారిస్ శాంతి చర్చలలో వీలైనంత త్వరలో పాల్గొన్నప్పుడే దానికి శ్రేయస్సు చేకూరగలదని తాను భావించినట్టు ప్రధాన ప్రతినిధుల సభలో శ్రీ గార్టన్ తెలియజేశారు.

దక్షిణ కొరియా వైఖరి

సియోల్, నవంబర్ 6— విమాన దాడులను పూర్తిగా నిలుపుదల చేసినప్పుడు హానోయ్ శాంతిమార్గాన్ని అనుసరించకపోతే ఉత్తర వియత్నాంపై తిరిగి దాడులను ప్రారంభించగలమని దక్షిణ కొరియాకు అమెరికా హామీ నిచ్చినట్టు విన్న ప్రధాని చుంగ్ ప్రకటించారు

మద్యపాన నిషేధం

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

కుర్నూలు, నవంబర్ 6—కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మద్యనిషేధం తీర్మానాన్ని ఆమోదించిన విషయం, సమావేశం నుంచి బయటకు వచ్చిన వెంటనే "అవును. మద్యపానం ఏడేళ్ళవరకు వుండగలదు" అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప వ్యాఖ్యానించారు.

పూర్తి మద్యనిషేధాన్ని ఏడేళ్ళలోగా ప్రవేశపెట్టాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ గత కొన్ని నిర్ణయం విలేకరుల ప్రశ్నించి. "మద్యపాన నిషేధం ఎడేళ్ల వరకు వుండబోదా" అని ఒక పత్రికా విలేకరి ప్రశ్నించగా, కాంగ్రెసు అధ్యక్షుడు తల ఆడించి,హడావుడిగా వెళ్లిపోయారు.

ప్రదర్శకులపై పోలీసుల లాఠీచార్జి

ఎ.ఐ.సి.సి. సమావేశం స్థలం సమీపంలో

కుర్నూలునగర్, నవంబరు 6— ఎ.ఐ.సి.సి సమావేశ స్థలానికి సుమారు మూడు ఫర్లాంగుల దూరంలో ప్రదర్శకులకు. పోలీసులకు మధ్య నిన్న మధ్యాహ్నం జరిగిన పర్యవసానంలో ఇద్దరు పోలీసులతో సహా ఎదిహేడు మంది గాయపడ్డారు.

బెల్గామ్, కార్వార్, నిప్పాణి ప్రాంతాలు మహారాష్ట్రలో కలపాలని కోరుతూ ప్రదర్శకులు ఎ. ఐ. సి. సి. వద్ద ప్రదర్శనలు జరపడానికి బయలుదేరారు. కాని పోలీసులు వారిని గోవా వైద్యకళాశాల ఆస్పత్రివద్ద నిలిపివేశారు. రెండు వేల మందిగా ఉన్న ఆ ప్రదర్శకులు పోలీసు వలయాన్ని చీల్చుకొని ముందుకుపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు లాఠీలతో వారిని వెనక్కు నెట్టారు.

కాని ప్రదర్శకులు ముందుకు నెట్టుకు రావడం మానకపోడంవల్ల పోలీసులు వారిపై లాఠీచార్జి చేశారు. దాని మూలంగా శ్రీతో సహా ఎదిహేనుమంది గాయపడ్డారు.

మహారాష్ట్ర ఏకీకరణ సమితి, సంపూర్ణ మహారాష్ట్ర సమితి సంయుక్తంగా ఈప్రదర్శనను ఏర్పాటు చేశాయి.

ప్రదర్శకులలో ఒకరు తగులబడుతున్న గాంధీటోపీ నొకదానిని కర్రకు తగిలించి పైకెత్తి పట్టుకోవడం కనిపించింది.

పోలీసులవద్ద కొన్ని లాఠీలను ప్రదర్శకులు లాక్కుపోయినట్టు గోవా పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎస్. చంద్రశేఖర్ విలేకరులకు తెలియజేశారు.

రాష్ట్రంలో తుపాను బీభత్సం

కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో భారీవర్షం

హైదరాబాద్, నవంబరు 6— బేగంపేట వాతావరణ పరిశోధనశాఖవారు విడుదల చేసిన బులెటిన్ ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రమైన తుపాను నెల్లూరు సమీపంలో తీరాన్ని దాటిన్న సాయంత్రం రాయలసీమ ప్రాంతములో కేంద్రీకృతమై వున్నట్టు తెలుస్తున్నది.

ఇక్కడకు అందిన సమాచారం ప్రకారం తుపాను ఫలితంగా నెల్లూరు గుంటూరు, కృష్ణాజిలాలలో భారీ వర్షాలు పడినట్టు తెలుస్తున్నది. కడప జిల్లాలో కూడా వర్షాలు చాల ఎక్కువగా వున్నట్టు వార్త.

విజయవాడ పట్టణ పరిసర ప్రాంతాలలో నిన్న సాయంత్రం కుండపోతగా కురిసిన వర్షం మూలంగా పల్లపు ప్రాంతాలన్ని మోకాలి లోతు నీటిలో మునిగిపోయాయి. టెలిగ్రాఫ్ సౌకర్యాలు రెండుగంటలపాటు విచ్ఛిన్నమై పోయినవి టెలిఫోన్ విద్యుచ్ఛక్తి సౌకర్యాలకు మాత్రం అంతరాయం కలగలేదు.

నెల్లూరులో 44 కిలో మీటర్ల వేగంతో పెనుగాలులు వీచిన మూలంగా పెక్కు వృక్షాలు నేలకూలినవి. భారి వర్షాలు కురిసినవి. ఈ సమయంలో వర్షాలు పడడం పంటలకు చాల నష్టం కలిగిస్తుందని అనుకుంటున్నారు.

పుదుచ్చేరి డెమొక్రాటిక్ సోషలిస్టు పార్టీ

పేరిట కొత్త రాజకీయ పార్టీ ఏర్పడినట్టు పుదుచ్చేరి వార్త

నగరంలో అందరికి నచ్చినచిత్రం!

సాగర్ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ వారి

ఆంధ్రా

గూఢచారిహెంబోకలర్‌చిత్రం

రేపే విడుదల!

ఉదయంఆటతోప్రారంభం

పద్మశ్రీ పిక్చర్స్ వారి-

గీతాపురం

నిర్మాత:వి.వెంకటేశ్వర్లు దర్శకుడు:అబ్బి

శ్రీలక్ష్మీటాకీస్.....విజయవాడ
లక్ష్మీపిక్చర్స్‌ప్యాలెస్.....గుంటూరు
స్వామీటాకీస్.....కొవ్వూరు
మినర్వాటాకీస్.....కాకినాడ
శేష్‌మహల్.....నెల్లూరు
మినర్వాటాకీస్.....విజయనగరం
వెంకటరామాటాకీస్.....భీమవరం
శ్రీగోపాలకృష్ణాటాకీస్.....ఏలూరు
కృష్ణకిషోర్.....మచిలీపట్నం
రత్నాటాకీస్.....తెనాలి
శ్రీగంగామహల్.....గుడివాడ
మురళీటాకీస్.....శ్రీకాకుళం
పద్మశ్రీపిక్చర్‌ప్యాలెస్.....తణుకు
వెంకటేశ్వరపిక్చర్‌ప్యాలెస్....ఒంగోలు
ప్రతాప్‌టాకీస్.....తిరుపతి
విశ్వరూపాటాకీస్.....కర్నూలు
రఘువీర్‌టాకీస్.....అనంతపూర్
కమేష్‌థియేటర్.....కడప
రాయల్‌పిక్చర్‌ప్యాలెస్....బళ్ళారి
దీపకమహల్*హైద్రాబాద్....రాజేశ్వర్*సికింద్రాబాద్
శ్రీదుర్గాకళామందిర్.....వరంగల్

విజయనిర్మాణ....నిజామాబాద్



శ్రీఫిల్మిన్స్

విపణి వీధి

విజయవాడ, నవంబరు 6—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రామ్	552.00
10 గ్రాములు	5.80

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	350.00
పాలకొల్లులో	360.00
అమలాపురంలో	340.00

ధ